



RNI NO: APTEL/25/A4894

# ఉషశ్రీ

USHASRI తెలుగు దినపత్రిక

RNI NO: APTEL/25/A4894
ఉషశ్రీ USHASRI తెలుగు దినపత్రిక
సమస్యలతో ఒంటరిగా పోరాడకండి.
సమాచారం - సహకారం -
పరిష్కారం ఒకే చోట సంప్రదించండి
9295003377

సంపుటి : 01 | సంచిక : 70 | విజయవాడ | ఎడిటర్ : ఇలిపిల్ల మోహన్ | గురువారం 21 - 05 - 2026 | పేజీలు : 08 | వెల : రూ.2/-

Published From : Visakhapatnam Vijayawada Guntur Tirupati Kurnool Nellore Rajahmundry Kakinada Anantapur Kadapa Eluru Ongole Srikakulam Vizianagaram Machilipatnam Chittoor



## పేదలతో డైరెక్ట్ కనెక్షన్

### పేదలతో నేరుగా మమేకమవుతున్న చంద్రబాబు

- పేదలతో నేరుగా మమేకం అవుతున్న చంద్రబాబు
- మత్స్యకారుడి ఇంట్లో భోజనం చేసిన బాబు
- వంటగదిలోకి వెళ్లి గరిట తిప్పిన సీఎం
- మత్స్యకార మహిళలతో ముచ్చటించిన చంద్రబాబు
- చేపలు కొనుగోలు చేసి మత్స్యకారుడికి అందజేత
- మత్స్యకారుల సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- 200 మెకనైజ్డ్ బోట్లపై హామీ ఇచ్చిన బాబు
- పేదల ముంగిటకు ప్రభుత్వం రావాలని పిలుపు

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ముఖ్యమంత్రి చంద్రబాబు గడచిన రెండేళ్ళుగా ఏపీలో చేస్తున్న పర్యటనలు తీసుకుంటున్నా కార్యక్రమాలు ఇస్తున్న స్లోగన్స్ చూస్తుంటే డైరెక్ట్ కనెక్షన్ విత్ ద పూర్ అన్నది బాగా అర్థం అవుతుంది. పేదలతో నేరుగా అనుసంధానం అవడానికి బాబు ఎక్కువగా శ్రద్ధ పెడుతున్నారు అన్నది బోధపడుతుంది. బాబు గతంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినా కూడా ఇంతలా పేదలతో మమేకం అయ్యేవారు కాదు. కానీ నాలుగవ సారి సీఎం అయ్యాక బాబులో విపరీతమైన మార్పు వచ్చింది. ఆయన పేదల గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు. వారి విషయంలోనే ఫోకస్ పెడుతున్నారు.

## కార్యకర్తలతో జగన్ నేరుగా అనుసంధానం !

### జగన్ కార్యకర్తలతో ముఖాముఖి భేటీలకు సిద్ధం



- వైసీపీ ఓటమికి క్యాడర్ నిర్లక్ష్యమే కారణమన్న భావన....
- బూత్ స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేస్తున్న పార్టీ..
- ప్రతి కార్యకర్తకు ఐడెంటిటీ కార్డులు ఇవ్వనున్న వైసీపీ....
- పనిచేసిన వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం...
- కార్యకర్తల యోగక్షేమాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లాల పర్యటనల్లో క్యాడర్‌తో జగన్ సమావేశాలు....
- ఈసారి కార్యకర్తలకే అగ్రతాంబూలం అంటున్న నేతలు....

2

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎందుకు ఓటమి పాలు అయ్యామో గురించించారు. పార్టీని సొంతం అనుకుని తమ ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా 2019 ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు 2024 నాటికి పూర్తిగా గాలికి వదిలేశారు అన్నది బాగా ప్రచారంలో ఉంది. అందులో నిజం ఉందని వైసీపీ హైకమాండ్ కూడా భావిస్తోంది. అందుకే జగన్ కార్యకర్తలకు వైసీపీ 2.0 ప్రభుత్వంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని ఇప్పటిదాకా చెబుతూ వస్తున్నారు. ఇపుడు ఆయన నేరుగా ప్రతీ నియోజకవర్గంలోని కార్యకర్తలతో నేరుగా భేటీ వేస్తారు అని ప్రచారం సాగుతోంది. అది ఎపుడూ ఏమిటి అన్నది తెలియదు కానీ కార్యకర్తలతో అధినేత ముఖా ముఖీ సమావేశం అవుతారు అని అంటున్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఏపీలో పనిచేయాలి

- ఫౌండేషన్ 45 వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- హింసలేని సమాజం, ఒత్తిడి లేని మనుషులు అనే అంశాన్ని బోధిస్తున్నారన్న సీఎం
- గ్రామాల నుంచి కొలంబియా వరకు అనిశ్చితి నెలకొంటే చర్చల ద్వారా మార్పులు తెచ్చినట్లు వెల్లడి

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పని చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ



## మరో సెక్షన్ జత

- కేసు నమోదైన వెంటనే ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన భగీరథ్
- ఫోన్ లోని డేటాను డిలీట్ చేసిన వైనం
- సాక్ష్యాలను ధ్వంసం చేసిన సెక్షన్ జత చేసిన పోలీసులు

మిగతాది 2 లో...



తెలంగాణ, ఉష శ్రీ


దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కీలక సాక్ష్యాలను మాయం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన వెంటనే ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన నిందితుడు, పరారీలో ఉన్న సమయంలో పథకం ప్రకారం తన అత్యాధునిక ఐఫోన్‌లోని డేటాను, కీలక వీడియోలను డిలీట్ చేయడమే

## ఇక బయోమెట్రిక్ అక్కర్లేదు

- ఏపీలో రేషన్ పంపిణీకి డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) విధానం అమలు
- విజయవాడ, విశాఖపట్నంలలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు సన్నబియ్యం బదులు ఫోర్టిఫైడ్ రైస్
- 2 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం కొనుగోలుకు కేంద్రం అంగీకారం
- మిలటరీ క్యాంటీన్లలో అరకు కాఫీ విక్రయానికి ఎన్‌సీసీఎఫ్ ఆమోదం....

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ఏపీలో రేషన్ పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టనుంది. ఇప్పటివరకు ఉన్న విధానానికి భిన్నంగా, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) ద్వారా సరుకులు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ద



## తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించండి

- బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కర్నూలు, ఏఎస్ఆర్ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెడతాం
- డీఈవోలు, ఏపీసీలతో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేశ్



ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా అధికారులు కృషిచేయాలి, ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో డీఈవోలు, ఏపీసీలతో మంత్రి సమీక్షించారు. కాకినాడ జిల్లాలో అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో స్టూడెంట్, టీచర్ యావరేజ్ అటెండెన్స్ తక్కువగా ఉంది. దీనిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, మధ్యాహ్న భోజనం వినియోగంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. అపార్ ఐడీ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచారని మంత్రి ప్రశంసించారు. కాకినాడ డీఈవో పి.రమేష్ స్పందిస్తూ, జిల్లాలో 3,665 మంది డ్రాపౌట్స్ ఉన్నారని, ఎన్ రోల్ కానివారు 14,840 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు అసలు ఎన్‌రోల్ కానివారిపై దృష్టిసారించామని చెప్పారు. పలు మండలాల్లో సూడెంట్స్ అటెండెన్స్ తక్కువగా ఉండటంపై తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల్లో ఈ ఏడాది 80.47శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 2,789 మంది ఉన్నారని తెలిపారు.

**ప్రతి విద్యార్థిని ట్రాక్ చేయాలి:** ప్రకాశం జిల్లాలో విద్యార్థుల డ్రాపౌట్స్ పై మంత్రి లోకేశ్ ఆందోళన

మిగతాది 2 లో...

# మరో సెక్షన్ జత

కాకుండా, సోషల్ మీడియా అకౌంట్లను కూడా మాయం చేశాడు. అరెస్ట్ అనంతరం పోలీసులు ఫోన్‌ను స్వాధీనం చేసుకోగా, అందులో సిమ్ కార్డ్ లేకపోవడం, ఫోన్ ఖాళీగా ఉండటంతో.. సాక్ష్యాలను ధ్వంసం చేసిన నేరం కింద పోలీసులు ఈ కేసులో అదనంగా బీఎన్ఎస్ సెక్షన్ 238ను (గతంలో ఐపీసీ 201) జోడించారు. చట్టం నుంచి తప్పించుకోవడానికి ఫోన్‌ను పలుమార్లు ఫార్మాట్ చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు, నిందితుడి కంటే వంద రెట్లు పవర్‌ఫుల్ టెక్నాలజీతో ఉచ్చు బిగించేందుకు సిద్ధమయ్యారు. ఐఫోన్ సెక్యూరిటీ ఫీచర్లు కఠినంగా ఉన్నప్పటికీ, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఫీూా) నిపుణుల వద్ద ఉన్న 'సెల్‌బ్రైట్' వంటి అంతర్జాతీయ స్థాయి అడ్వాన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ల ద్వారా డిలీట్ అయిన చాటింగ్, వీడియోలు, ఫొటోలను రికవరీ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ ఐఫోన్ అంతర్గత మెమొరీని పూర్తిగా ఫ్యాక్టరీ రీసెట్ చేసినా, ఐక్లౌడ్ బ్యాకప్ సర్వర్ల నుండి డేటాను సేకరించేందుకు, అవసరమైతే కోర్టు ద్వారా యాపిల్ సంస్థను సంప్రదించేందుకు సైతం సిద్ధమవుతున్నారు. వీటితో పాటు, నిందితుడు ఫోన్ స్విచ్ఛాఫ్ కావడానికి ముందు ఎక్కడ ఉన్నాడు, ఎవరితో మాట్లాడాడు, ఆశ్రయం కల్పించిన తెరవెనుక సూత్రధారులు ఎవరు అనే వివరాల కోసం సెల్ టవర్ మ్యాపింగ్, కాల్ డేటా రికార్డులను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ సాంకేతిక ప్రక్రియల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, కేసును పటిష్టంగా కోర్టు ముందు నిలబెట్టేందుకు పోలీసులు 'ప్లాన్ బి'ని కూడా సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా బాధితురాలి ఫోన్‌ను మరో కీలక సాక్ష్యంగా మార్చనున్నారు. నిందితుడు బాధితురాలికి పంపిన బెదిరింపు సందేశాలు, ఫొటోలు, వీడియోలను 'రిసీవ్డ్ డేటా' రూపంలో సేకరించి, వాటిని ధ్రువీకరించి కోర్టు ముందు ఉంచనున్నారు. పోక్సో కేసులో సాక్ష్యాల తారుమారుకు ప్రయత్నించడం నేర తీవ్రతను మరింత పెంచుతుందని చట్టపరమైన నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# ఇక బయోమెట్రిక్ అక్కర్లేదు




ప్రకటించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయిన అనంతరం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. గుజరాత్‌లోని నాలుగు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలవుతున్న ఈ విధానాన్ని, త్వరలోనే రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నంలలో కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సీబీడీసీ విధానం ప్రకారం.. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ వ్యాలెట్ ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ డబ్బును డిజిటల్ రూపాయి రూపంలో నేరుగా లబ్ధిదారుల వ్యాలెట్‌కు జమ చేస్తుంది. లబ్ధిదారులు ఆ డిజిటల్ డబ్బుతో రేషన్ దుకాణాల్లో తమకు కావాల్సిన సరుకులు కొనుగోలు చేయవచ్చు. ఈ విధానంలో బయోమెట్రిక్ అవసరం కూడా ఉండదు. దీనివల్ల ప్రభుత్వ సబ్సిడీ ఎంత వస్తుందో లబ్ధిదారులకు, తమ మార్జిన్ ఎంత వస్తుందో డీలర్లకు స్పష్టత ఉంటుందని మంత్రి వివరించారు. రేషన్ పంపిణీతో పాటు మరికొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఇకపై సన్న బియ్యానికి బదులుగా నాణ్యమైన స్టీమ్డ్ రైస్ సరఫరా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారన్నారు. అలాగే, రాష్ట్రం నుంచి 2 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం కొనుగోలు చేసేందుకు కేంద్రం అంగీకరించిందని వెల్లడించారు. ఇవేకాకుండా, వినియోగదారులకు తక్కువ ధరలకే నిత్యావసరాలు అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి మినీమార్టులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఏపీకి గర్వకారణమైన అరకు కాఫీని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మిలటరీ క్యాంటీన్లలో విక్రయించేందుకు ఎన్‌సీసీఎఫ్ (నేషనల్ సెంట్రల్ కోఆపరేటివ్ ఫెడరేషన్) అంగీకరించిందని మనోహర్ హర్షం వ్యక్తం చేశారు.

## పేదలతో డైరెక్ట్ కనెక్షన్.



తన జిల్లాల పర్యటనలలో ప్రత్యేకించి పేదల ఇంటికి వెళ్తున్నారు. వారితోనే గడుపుతున్నారు. వారు తినే తిండినే ఆయన తింటున్నారు. ఇవన్నీ కూడా బాబు వారితో పెనవేసుకుంటున్నా భావోద్వేగాల బంధానికి నిదర్శనం అని అంటున్నారు.

**ఆశ్చర్యపరచిన బాబు :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక పేద మత్స్యకారుడి ఇంటికి వెళ్ళి అక్కడ ముక్కాలి పీట మీద కూర్చుని వారు వండిన భోజనం తిన్నారు అంటే ఆశ్చర్యమే. అంతే కాదు ఆయన స్వయంగా ఆ ఇంట్లో వంట గదిలోకి వెళ్ళి మరీ ఆ ఇంటావిడ చేస్తున్న వంటకు సాయం చేయడం గరిట తిప్పడం ఇవన్నీ కూడా ఆయనలో కొత్త కోణాన్ని ఆవిష్కరించాయి. ఇక ఆ ఇంటి పిల్లలతో మాట్లాడుతూ వారి బాగోగుల గురించి ఆరా తీయడం భరోసా ఇవ్వడం వంటివి కేవలం అక్కడికే పరిమితం కావు. ఏపీ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది పేదలను కదిలిస్తాయి. వారిలో సరికొత్త ఆలోచనలను రేకెత్తిస్తాయి.

**బాబు చేసిన సందడి :** ఇదిలా ఉంటే నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని సముద్ర తీర గ్రామం తుమ్మలపెంటలో ఒక పేద మత్స్యకారుడి ఇంట్లో బాబు కొంత సేపు గడిపి సందడి చేశారు. మత్స్యకారుల సేవలో కార్యక్రమం అనంతరం బాబు తుమ్మలపెంటలో మత్స్యకారుడు తానం గారి బాబు అనే మత్స్యకారుడి ఇంటికి వెళ్లి స్వయంగా వారి కష్టం అంతా తెలుసుకున్నారు. ఆ గ్రామంలోని చేపలు విక్రయిస్తున్న కొందరు మత్స్యకార మహిళలతో ముచ్చటించిన బాబు చేపలు, రొయ్యల విక్రయం ఎలా జరుగుతోందని వారి నుంచే జవాబులు రాబట్టారు. ఇక ఆ మహిళల నుంచి చేపను కొనుగోలు చేసి మత్స్యకారుడు తానంగిరి బాబుకు ఆయన ఇచ్చారు.

**మీరే చెప్పాలంటూ :** ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాకుండా వారి కుటుంబ పెద్దగా బాబు వ్యవహరించారు. మీ జీవితాలలో మార్పు రావాలంటే ఏం చేయాలని బాబు ప్రశ్నించారు. దానికి వారంతా తమకు వలలు, బోట్లు లాంటి మౌలిక సదుపాయాలు అవసరమని చెప్పరు. దాంతో 200 మెకనైజ్డ్ బోట్లు మత్స్యకారులకు ఇచ్చేలా ఆలోచన చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ఆ తరువాత మత్స్యకారుడు తానం గిరి బాబు ఇంటికి వెళ్లి అక్కడ ఆ కుటుంబం చేపలకూర వండి వడ్డించిన తీరుని అంతా గమనించారు. వారితో పాటే తానూ భోజనం చేశారు. అలా వారి కుటుంబంతో కలిసి కిందనే కూర్చుని భోజనం చేసిన చంద్రబాబు ఒక మంచి గుర్తుని వారికి మిగిల్చారు.

**పేదల ముంగిటకు ప్రభుత్వం :** అంతే కాదు పేదల మనసులను గెలుచుకునే ప్రయత్నం చేశారు. ఇలా చంద్రబాబు తన జిల్లాల పర్యటనలో పేదల గడపలకు వెళ్తూ వారితో ముచ్చటిస్తున్న తీరు నిజంగా గొప్పదే అని అంటున్నారు. ఎన్ని పాదయాత్రలు చేసినా ఎంతగా మమేకం అయినా ఇలాంటి అనుభవాలే ఎక్కువ విషయాలు తెలియచేస్తాయని పేదలకి సైతం ఎంతో సంతృప్తిని భరోసాను ఇస్తాయని అంటున్నారు. అందుకే బాబు ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా తానే పేదల ఇళ్ళకు వెళు
న్నారు. మరి ఆయన బాటలో మంత్రులు ఎమ్మెల్యేలు అంతా తమ ప్రాంతాలలో పేదల ఇళ్లకు వెళ్ళి ఇలా చేస్తే పేదల ముంగిటకు ప్రభుత్వం వచ్చినట్లే అవుతుంది కదా అని అంటున్నారు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఏపీలో పనిచేయాలి



సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ రవిశంకర్ గురూజీ జన్మదినోత్సవంతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ 45వ వార్షికోత్సవంలో పాల్గొనటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. కేవలం ఓ ముఖ్యమంత్రిగానే ఇక్కడికి రాలేదని, ఓ భారతీయుడిగా, గురూజీ బోధనల్ని అనుసరిస్తున్న వ్యక్తిగా ఇక్కడికి వచ్చానని పేర్కొన్నారు. ఆయన కేవలం ఓ ఆధ్యాత్మికతను బోధించే ఓ గురువు మాత్రమే కాదని, శాంతిసామరస్యాలను చాటిచెప్పే ప్రపంచ మానవుడని కొనియాడారు. ప్రాచీన భారతీయ విజ్ఞానానికి ఆధునిక ప్రపంచానికి వారధిగా శ్రీరవిశంకర్ గురూజీ వ్యవహరిస్తున్నారుని అన్నారు. హింసలేని సమాజం-ఒత్తిడి లేని మనుషులు అనే అంశాన్ని సాధించాలని దశాబ్దాలుగా బోధిస్తూ మానవాళికి గొప్పసేవ చేస్తున్నారని కితాబిచ్చారు. యుద్ధాలతో శాంతికి దూరమైన సమాజాన్ని, అనిశ్చితి నుంచి బయటపడేసేలా మానవత్వం అనే అత్యుత్తమ మార్గాన్ని ఆయన ఎంచుకున్నారని కొనియాడారు. యుద్ధక్షేత్రాల నుంచి ట్రాన్స్ ఫర్మేటివ్ పవర్, డైలాగ్, ఇన్నర్ స్ట్రెంత్ అనే విధానాలను అనుసరించారని పేర్కొన్నారు. గ్రామాల నుంచి అంతర్జాతీయ స్థాయి సంస్థల వరకూ, అనిశ్చితి నెలకొన్న కొలంబియా ప్రాంతాల వరకూ చర్చలు అనే శాంతి మార్గం ద్వారా మార్పులు తెచ్చారని గుర్తు చేశారు. సామాన్య ప్రజలతో పాటు అంతర్జాతీయ సంస్థల విశ్వాసాన్ని గెలుచుకున్న ఆధ్యాత్మికవేత్త శ్రీ రవిశంకర్ గురూజీ అన్నారు. 45 ఏళ్లక్రితం హ్యాపీ హ్యూమన్ బీయింగ్, స్ట్రెస్ ఫ్రీ సొసైటీ బెటర్ వరల్డ్ అనే విజన్ తో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోట్లాది మందికి ప్రేరణగా నిలిచిందని ముఖ్యమంత్రి అన్నారు. సురక్షిత తాగునీరు, రివర్ రిజునవేషన్, మహిళా స్వయం సమృద్ధి, విలువలతో కూడిన విద్య లాంటి రంగాల్లో ప్రజలకు సేవలందిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ ను ఆయన అభినందించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి టెక్నాలజీలు రోజువారీ జీవితంలో చాలా ప్రభావాన్ని చూపిస్తున్నాయని వెల్లడించారు. భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తున్నాయని, సామాన్య ప్రజల జీవితాలు కూడా తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతోందని అన్నారు. గ్యాస్, ఇంధనం లాంటి వనరుల మార్కెట్ లభ్యత ప్రజలను ఒత్తిడికి గురి చేస్తోందని తెలిపారు. ఈ సమయంలో ఒత్తిడిని ఎదుర్కోని సమర్ధంగా జీవించాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలోనే ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంటి సంస్థలు మానవాళికి అత్యుత్తమ సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ లాంటి సమర్ధవంతమైన నేత దేశానికి నేతృత్వం వహిస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రగామిగా మారుతుందని జోస్యం చెప్పారు. వేల ఏళ్ల క్రితం వరకూ మానవాళిని నడిపించిన నేల ఇది. ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపించిన దేశం మనదని పేర్కొన్నారు. ఆధునిక జీవనంలో శాంతిని సాధించేలా శ్రీ రవిశంకర్ గురూజీ తన బోధనలతో ప్రభావితం చేశారని, సంస్కృతితో మిళితమైన ఆధునికత, విలువలతో కూడిన జీవనం లాంటి ఎన్నో అంశాల ద్వారా తన బోధనల్ని సాగిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో మేం కూడా ప్రజాప్రతినిధులు, అధికారులకు కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా తరగతులు నిర్వహించామని గుర్తు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి వెలసిన నేల నుంచి తాను వచ్చానని, ప్రపంచంలో ఉండే హిందువులంతా ఒక్కసారైన తిరుపతి శ్రీవారిని దర్శించుకోవాలని అనుకుంటారని అన్నారు. శ్రీశైలం, ఆహోబిలం, అన్నవరం, సింహాచలం లాంటి అధ్యాత్మిక క్షేత్రాలు నిండిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను రాష్ట్రంలో నిర్మిస్తున్నామని, పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక ప్రగతి, టెక్నాలజీ మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు మార్చటమేననేది తన భావన అన్నారు. ప్రతీ పౌరుడూ శాంతి సౌఖ్యాలు, ఆనందంగా జీవించాలన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. ఏపీ సమీకృత అభివృద్ధి సాధించాలన్నదే తన లక్ష్యం కూడా అన్నారు. ఏపీలోని ప్రతీ పౌరుడికీ అత్యుత్తమ జీవన ప్రమాణాలు కల్పించేలా సంకల్పం తీసుకున్నామని చంద్రబాబునాయుడు అన్నారు. అందుకే పీ4 లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ కూడా అమలు చేశామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని తయారు చేయటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సాంకేతికత సాయంతో ఏపీని గ్లోబల్ ఎకానమీలో ఓ కీలకమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అదే సమయంలో ఎలాంటి ఒత్తిడిలేని సమాజాన్ని కూడా తీసుకురావాలని పేర్కొన్నారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఇంత అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ ప్రజల్లో శాంతి సౌఖ్యాలు రావాలంటే ఆధ్యాత్మికత అవసరమని పేర్కొన్నారు. దీనికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంటి సంస్థలు ఏపీలో పనిచేయాలని కోరారు.

**గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ ఆశీస్సులు పొందిన ఎంపీ సానా సతీష్ బాబు :** బెంగళూరులో నిర్వహించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ ఆశీస్సులను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పొందారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం గురుదేవ్‌కు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ, గురుదేవ్ ఆశీస్సులు పొందడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆధ్యాత్మికత మనిషిలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజసేవలో మరింత బాధ్యతతో పనిచేయడానికి ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.

# తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించండి

వ్యక్తం చేశారు. వలస వెళ్లే వారిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పాఠశాలకు సెలవుల అనంతరం విద్యార్థులు ఏ ప్రాంతానికి వెళ్లినా వారి చదువు కొనసాగేలా ట్రాక్ చేయాలని ఆదేశించారు. సీజనల్ హాస్టల్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో స్టూడెంట్, టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, లీప్ యాప్ లో టీచర్ అటెండెన్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్టూడెంట్, టీచర్ రేషియోపైనా దృష్టిసారించాలన్నారు. ప్రకాశం జిల్లా డీఈవో సీవీ రేణుక స్పందిస్తూ.. ఈ ఏడాది జిల్లాలో పది శాతం ఎన్ రోల్ మెంట్ పెరిగిందని చెప్పారు. పాఠశాలలకు సెలవుల అనంతరం వ్యవసాయ పనుల్లో పడి విద్యార్థుల హాజరు నమోదు తక్కువగా ఉంటోందని వివరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారని, పదో తరగతి టాపర్లను సన్మానించారని తెలిపారు. వచ్చే ఏడాది మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

**బాల్యవివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:** చిత్తూరు జిల్లాలో బాల్య వివాహాల పట్ల మంత్రి నారా లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో జీఎఫ్ఎల్ఎన్ పై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టూడెంట్స్ ఫెర్ఫార్మెన్స్ కూడా తక్కువగా ఉందని, ఓవరాల్ ఫెర్ఫార్మెన్స్ లో కూడా చిత్తూరు వెనుకబడి ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. చిత్తూరు డీఈవో కే.రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ.. చిత్తూరుకు తమిళనాడు, బెంగళూరు దగ్గరగా ఉండటంతో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పలుచోట్ల బాల్యవివాహాలు కూడా జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృష్టికేంద్రీకరిస్తామని చెప్పారు.

**ఏఎస్ఆర్ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటాం:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, ఆ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లోకేశ్ చెప్పారు. హైస్కూల్స్ లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉండటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో విద్యార్థుల చేరిక తక్కువగా ఉందని, దీనిపైనా దృష్టిపెట్టాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలపై స్పందిస్తూ, అక్కడి విద్యార్థుల్లో కసి ఉందని, వారికి దిశానిర్దేశం చేస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. డీఈవో కే.రామకృష్ణారావు స్పందిస్తూ.. జిల్లాలో 3,242 మంది డ్రాపౌట్స్ ఉన్నారు. స్టూడెంట్స్ యావరేజ్ అటెండెన్స్ 79.30 శాతం ఉందని, టీచర్ల సరాసరి హాజరు 78.40 శాతంగా ఉందని వివరించారు.

**స్లిప్ టెస్ట్ అటెండెన్స్ పై దృష్టిపెట్టాలి:** ఏలూరు జిల్లాలో స్లిప్ టెస్ట్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. టీచర్ అటెండెన్స్ పైనా దృష్టిసారించాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎందుకు వెనుకబడి ఉన్నారని మంత్రి ఆరా తీశారు. కొన్ని మండలాల్లో ఉత్తీర్ణతా శాతంపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ స్పందిస్తూ.. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. టీ టైమ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పనితీరు గురించి తల్లిదండ్రులకు వివరిస్తున్నట్లు చెప్పారు.

**విద్యార్థుల హాజరుపై దృష్టి కేంద్రీకరించాలి:** పల్నాడు జిల్లాలో విద్యార్థుల హాజరుపై దృష్టికేంద్రీకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. టీచర్ అటెండెన్స్, లీప్ యాప్ డౌన్ లోడ్స్ పైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పల్నాడు జిల్లాలో స్కూల్ అకడమిక్ స్టార్ రేటింగ్ లో హైస్కూల్స్ ఎక్కువగా 3స్టార్ రేటింగ్ లో ఉండటం పట్ల మంత్రి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా కృషిచేయాలన్నారు. పల్నాడు డీఈవో పీవీజే రామారావు స్పందిస్తూ.. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, విద్యార్థుల డ్రాపౌట్స్ పై దృష్టిసారించినట్లు చెప్పారు.

**కర్నూలు జిల్లాపై ప్రత్యేక దృష్టిసారిస్తాం:** కర్నూలు జిల్లా ఫలితాల పట్ల మంత్రి లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో భయానక పరిస్థితులు చూశానని, కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని చెప్పారు. ఇందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం, డ్రాపౌట్స్ పై ఎక్కువ దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, టీచర్, స్టూడెంట్స్ అటెండెన్స్ లో జిల్లా వెనుకబడి ఉందని చెప్పారు.

**మన్యం జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం బాగుంది:** పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం బాగుందని, ఇందుకు గల కారణాలను మంత్రి లోకేశ్ ఆరా తీశారు. జిల్లాలో జీఎఫ్ఎల్ఎన్ ఇంప్రూవ్ మెంట్ కు ఇంకా అవకాశం ఉందని, దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. ముస్తాబు కార్యక్రమాన్ని ప్రశంసించారు. డీఈవో పి. బ్రహ్మాజీ రావు స్పందిస్తూ.. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా అగ్రస్థానంలో ఉందని చెప్పారు. త్వరలో 6వేల మంది విద్యార్థులతో కోలాటం కార్యక్రమం నిర్వహణకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

**అకడమిక్ ఎక్స్ లెన్స్ పై దృష్టిపెట్టండి :** పశ్చిమ గోదావరి జిల్లాలో అకడమిక్ ఎక్స్ లెన్స్ పై దృష్టికేంద్రీకరించాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టూడెంట్-టీచర్ రేషియో బాగుందని ప్రశంసించారు. డీఈవో నారాయణ స్పందిస్తూ.. ప్రైమరీ స్కూల్స్ లో టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారిస్తామని చెప్పారు. డోర్ టూ డోర్ ప్రచారంలో లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృషిపెడతామని తెలిపారు. తిరుపతి జిల్లాకు చెందిన ఎస్జీటీ వాణి, అనంతపురం జిల్లా డీఈవో మోహన్ కృషిని మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# కార్యకర్తలతో జగన్ నేరుగా అనుసంధానం !

**ఐడీ కార్డులతో సహా :** వైసీపీ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంచార్జిలను నియమించింది. అక్కడ నుంచి మునిసిపాలిటీలు, మండలాలు, గ్రామాలు వార్డులు ఇలా బూత్ లెవెల్ దాకా కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ ఆదేశించింది. ప్రస్తుతం ఆ ప్రక్రియ అయితే జోరుగా సాగుతోంది అని అంటున్నారు. ఇది పూర్తి కాగానే ప్రతీ కార్యకర్తకు పార్టీ తరఫున ఐడెంటిటీ కార్డు ఇస్తారని అంటున్నారు. ఆ విధంగా కార్యకర్తలు ఈ ఐడెంటిటీ కార్డుల ద్వారా నేరుగా జగన్ తో మమేకం అయ్యేలా పార్టీ నిర్మాణం చేపడుతున్నామని నేతలు చెబుతున్నారు.

**సముచిత స్థానం వారికే :** పార్టీలో కమిటీలు పూర్తి చేసిన తరువాత పనిచేసే వారికే పదవులు అన్న విధానాన్ని అమలు చేస్తారని అంటున్నారు. అలాగే వారి యోగ క్షేమాలు అధినాయకత్వం పట్టించుకుంటూ ఎప్పటికప్పుడు నేరుగానే వారితో కనెక్ట్ అయ్యేలా ఒక వ్యవస్థను రూపొందిస్తున్నారు అని అంటున్నారు. ఇక జగన్ జిల్లాల పర్యటనలు ఉంటాయని చెబుతున్నారు. దాంతో జిల్లాల పర్యటనలో కార్యకర్తలతో ఆయన భేటీలు అవుతారని చెబుతున్నారు. పార్టీకి సంబంధించి గ్రౌండ్ లెవెల్ విషయాలను వారి ద్వారా అధినాయకత్వం తెలుసుకునే ప్రయత్నం చేస్తుందని చెబుతున్నారు.

**ఆహ్వానించతగినదే :** మొత్తం మీద చూస్తే ఈ తరహా మార్పు ఆహ్వానించతగినదే అనుకుంటున్నారు. ఎందుకంటే పార్టీలో ఎపుడూ జీవగర్ర లాంటి వారు క్యాడర్ అని అంతా అంటారు. కానీ వారి ఊసు తలవడం లేదు. వైసీపీలో అయితే పదేళ్ళ పాటు కష్టపడినా కూడా అధికారంలోకి వచ్చాక అసలు పట్టించుకోలేదు అన్న విమర్శలు ఉన్నాయి. దాంతో ఈసారి మాత్రం వారికే అగ్ర తాంబూలం అని చెబుతున్నారు. మరి కార్యకర్తల మనసును నాయకులు ఏ మేరకు గెలుచుకోగలరు అన్నది చూడాల్సి ఉంది అంటున్నారు.



# దేశవ్యాప్త మెడికల్ షాపుల సమ్మెలో భాగంగా గిద్దలూరులో మెడికల్ షాపుల సంపూర్ణ బంద్




**గిద్దలూరు, ఉషశ్రీ.** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మెడికల్ షాపుల సమ్మెలో భాగంగా మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో మెడికల్ షాపులు సంపూర్ణ బంద్ పాటించాయి. ఉదయం నుంచే పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, వ్యాపార కేంద్రాల్లో ఉన్న మెడికల్ షాపులు మూతపడటంతో బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. అత్యవసర సేవలు మినహా దాదాపు అన్ని ఔషధ దుకాణాలు స్వచ్ఛందంగా ఈ సమ్మెలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మెడికల్ షాప్ యజమానులు, ఫార్మసిస్టులు, ఔషధ పంపిణీదారులు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా “ఆన్‌లైన్ మందుల విక్రయాలు నిలిపివేయాలి”, “నకిలీ మందుల అమ్మకాలను అరికట్టాలి”, “గ్రామీణ మెడికల్ షాపులను రక్షించాలి” అంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సెక్రటరీ బచ్చు శేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 12.40 లక్షల లైసెన్సులు కలిగిన ఫార్మసిస్టులు, మెడికల్ షాప

# జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



**గిద్దలూరు, ఉషశ్రీ. మార్కాపురం జిల్లా :** గిద్దలూరు మండలం, కొత్తకోట పంచాయతీ లోని, తాళ్లపల్లి గ్రామంలో సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని జూ.ఎన్టీఆర్ అభిమానులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని రక్తదానాన్ని చేశారు. జూనియర్ ఎన్టీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి ప్రజలను అలరించాలని కోరుకుంటున్నట్లు రా ఎన్ . టి.ఆర్.టీం సభ్యులు మరియు గ్రామ పెద్దలు, అలాగే ఎన్టీఆర్ యూత్ సభ్యులు అన్నారు. అలానే ఈరోజు రాత్రి భారీ కేక్ కటింగ్ అనంతరం దాదాపు 400 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని పలువురు జూ.ఎన్టీఆర్ అభిమానులు మరియు తదితరులు భారీగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

# న్యాయవాదులకు మార్గదర్శి ప్రకాశం పంతులు



**విజయవాడ, లీగల్ (ఉషశ్రీ )మే 20:** ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు న్యాయవాదులకు ఆదర్శప్రాయుడని బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) అధ్యక్షుడు విష్ణుభట్ల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.దబుధవారం బెజవాడ బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు న్యాయవాద వృత్తిలో విశేష కీర్తి సంపాదించి, ఆ రోజుల్లోనే లక్షల్లో ఆదాయం పొందినా, ఆ సంపదను ప్రజాసేవకే వినియోగించారని గుర్తు చేశారు. రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రకాశం పంతులు, ప్రకాశం బారేజ్ నిర్మాణంలో కూడా కీలక పాత్ర వహించారని ఆయన కొనియాడారు. యువ న్యాయవాదులు ప్రకాశం పంతులు జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీబీఏ ప్రధాన కార్యదర్శి వలిబోయిన కిరణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు ఇస్తంశెట్టి ఉషాజ్యోతి, కె. ఇందిరా, జెట్టి రవి, న్యాయవాదులు కంచర్ల రవికుమార్, వి. జయ్ ప్రకాష్, నిర్మల్ రాజేష్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# గోదాములు మరియు పండ్ల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు



**భీమవరం: మే 21,2026.** భీమవరం పట్టణంలో జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో మామిడి పండ్ల విక్రయ కేంద్రాలు, గోదాములు మరియు పండ్ల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడినవి. ఈ తనిఖీల సందర్భంగా వ్యాపారులకు రసాయనాలు ఉపయోగించి కృత్రిమంగా పండించిన మామిడి పండ్లను విక్రయించరాదని కఠిన హెచ్చరికలు జారీచేయడమైనది. ముఖ్యంగా కాల్షియం కార్బైడ్ వంటి హానికర రసాయనాలతో పండ్లు పండించడం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని వారికి వివరించి అవగాహన కల్పించబడినది. ప్రజలకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహార పదార్థాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని అధికారులు చెప్పినారు. వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అనుమానాస్పదంగా ఉన్న మామిడి పండ్ల నమూనాలను సేకరించి, ప్రయోగశాలకు పరీక్షల నిమిత్తం పంపించడం జరిగినది. పరీక్షల ఫలితాల ఆధారంగా ఆహార భద్రత చట్టాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడమైనది. అలాగే ప్రజలు సహజసిద్ధంగా పండిన పండ్లను మాత్రమే కొనుగోలు చేయాలని, కృత్రిమంగా పండించిన పండ్లను గుర్తించిన పక్షంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరడమైనది. గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎ.ఎస్.ఆర్.రెడ్డి భీమవరం

# పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం





**భీమవరం: ( ఉషశ్రీ)మే 20** భీమవరం మండల పరిధిలోని గొల్లవాని తిప్ప గ్రామ శివారులో బుధవారం నిర్వహించిన “స్వచ్ఛ పదం” కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామ పరిసరాల్లో శు భ్రత పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి గ్రామాలు, పట్టణాలను స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామ శివారు ప్రాంతాలలో చెత్తకుప్పలు పేరుకుపోవడం వల్ల దోమలు, ఈగలు వ్యాప్తి చెందడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అందువల్ల రోడ్ల పక్కన, కాలువల వద్ద చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఇష్టానుసారంగా చెత్త పారబోయే వారిని గుర్తించి వారికి అపరాధ రుసుములు విధించాలని సూచించారు. గ్రామాల్లో సంతలు నిర్వహించే రోజుల్లో భారీగా వ్యర్థ పదార్థాలు పేరుకుపోతాయని, వాటిని గ్రామపంచాయతీ గుర్తించిన ప్రదేశాల్లోనే డంపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సులభమవుతుందని చెప్పారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై గ్రామస్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీలు స్వయం సమృద్ధి సాధించే దిశగా ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలని అన్నారు. ఇప్పటివరకు ఇంటి పన్ను విధించని ఇళ్లను గుర్తించి పన్నులు వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారి నుండి వాణిజ్య పన్నులు కూడా క్రమబద్ధంగా వసూలు చేయాలన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది గ్రామాల పరిశు భ్రతకు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ వారికి సకాలంలో జీతాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు పరిశు భ్రత ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, వీధి, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వై.దోసిరెడ్డి, ఎంపీడీవో మురళీ గంగాధర్, డిప్యూటీ ఎంపీడీవో పి.రామాంజనేయ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బి.శ్రావణ్య, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండ

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని తిరుమల కుమార్.



**కాకినాడ, మే 20 ( ఉష శ్రీ ప్రతినిధి ):** వేట నిషేధ కాలపు భృతిని రూ20,000 కు పెంచిన సీఎం నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలోని మత్స్యకార సోదరుల సామాజిక, ఆర్థికాభివృద్ధికి గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.సముద్రంలో చేపల పునరుత్పత్తి కాలమైన వార్షిక వేట నిషేధ సమయంలో (ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు) ఉపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మత్స్యకారుల కష్టాలను స్వయంగా తెలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, గతంలో ఉన్న ?10,000 ఆర్థిక సహాయాన్ని ఏకంగా రూ20,000 లకు పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. 20,000 ఆర్థిక సహాయం వేట నిషేధ కాలంలో ఉపాధి లేని ప్రతి అర్హత కలిగిన మత్స్యకార కుటుంబానికి ఈ పెంచిన భృతి నేరుగా కూటమి ప్రభుత్వం అందిస్తుంది.గత వైసీపీ ప్రభుత్వ నిబంధనల వల్ల నష్టపోయిన వేలాది మంది సంప్రదాయ, మోటరైజ్డ్ బోట్ల కూలీలకు, సహాయకులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తూ కూటమి ప్రభుత్వం పెద్ద ఉపశమనం కల్పించింది. ఎలాంటి అవినీతి, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డి బి టి) ద్వారా ఈ సొమ్ము నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకే జమ అవుతుంది.డీజిల్ సబ్సిడీని సక్రమంగా అందించడంతో పాటు, ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు ?10 లక్షల బీమా సహాయాన్ని వేగంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్క మత్స్యకారునికి ఈ లబ్ధి చేకూరేలా కూటమి ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుశీది.అర్హులైన మత్స్యకార సోదరులందరూ తమ సమీప సచివాలయాల ద్వారా ఇ-కెవైసి (ఇ- కేవైసీ) ప్రక్రియను పూర్తి చేసుకుని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక భరోసాను సద్వినియోగం చేసుకోవాలని సుంకర పావని పిలుపునిచ్చారు.

# నగరాన్ని పారిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు



- పర్యవేక్షణకు మూడు ప్రత్యేక బృందాలు
- కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ

**కాకినాడమే 20 (ఉష శ్రీ ప్రతినిధి )** కాకినాడ నగరాన్ని పారిశుభ్రమైన నగరంగా అభివృద్ధి చేయడానికి నగర పాలక సంస్థ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు మూడు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బృందాలు ప్రతి మూడు గంటలకు ఒకసారి తమకు కేటాయించిన ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను పరిశీలించి, సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాయని తెలిపారు. మంగళవారం ఉదయం 30వ డివిజన్ పరిధిలోని గోల్డ్ మార్కెట్ సెంటర్, బాదంవారి వీధి, దేవాలయం వీధి, మాజేటివారి వీధి ప్రాంతాల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించి శానిటేషన్ నిర్వహణ పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కాకినాడ మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ అద్దేపల్లి గంగరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ గదులు సాయిబాబా తదితరులు డివిజన్‌లో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, కాలువల శుభ్రపరిచే పనులు సక్రమంగా జరగడం లేదని కమిషనర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ ప్రతిరోజూ డ్రైన్లు శుభ్రం చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలోని మెయిన్ రోడ్, సినిమా రోడ్, దేవాలయం వీధి, జిల్లా పరిషత్ సెంటర్, కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశు ద్ధ్య పనుల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ప్రజల సహకారంతో కాకినాడను పరిశుభ్రమైన, అందమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ అనిల్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సత్తిబాబు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు కూటమి నాయకులు, రేషన్ షాప్ డీలర్ల సంఘం అధ్యక్షులు సోమిశెట్టి కుమార్, వంకాయల కృష్ణ, దంగేటి సతీష్, విద్యపు మురళి, చెక్కా రమేష్ పాల్గొన్నారు.



# దళితులకు అన్యాయం చేసిన జగన్ పాలన

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ టీడీపీ దళిత నాయకులు



**ముమ్మిడివరం మే 20 ( ఉష శ్రీ ప్రతినిధి )** వైసిపి ప్రభుత్వ పాలనలో దళితులకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ మండిపడ్డారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఘనత జగన్ ప్రభుత్వాన్నిదని ముమ్మిడివరం నియోజకవర్గ దళిత నాయకులు విమర్శించారు. బుధవారం టిడిపి కార్యాలయంలో దళిత నాయకులు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో గత వైసిపి ప్రభుత్వం దళిత వ్యతిరేక పాలన సాధించిందని దళితులకు సంబంధించిన పథకాలు రద్దు చేశారని విమర్శించారు. దళితులపై దాడులు అత్యాచారాలు అధిక మయ్యాయని జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కరోనా సమయంలో పి పి ఈ కిట్లు లేవని డాక్టర్ సుధాకర్ తెలియజేసినందుకు అతనిపై కేసులు పెట్టి మానసికంగా హింసించి ఆయన మృతికి పరోక్షంగా కారణమయ్యారని ఎమ్మెల్సీ అనంత బాబు వద్ద డ్రైవర్ గా పనిచేసిన వీధి సుబ్రహ్మణ్యం ను చంపి డోర్ డెలివరీ చేస్తే జగన్ మౌనం వహించారని విమర్శించారు. ఎమ్మెల్సీ అనంత బాబుకు వీధి సుబ్రహ్మణ్యం మధ్య వివాదాల తలెత్తున కారణంగానే అతను చంపి వేయబడ్డాడని అతని మృతిపై ఆరోపణలు వచ్చాయి. మొదట్లో అతను ప్రమాదంలో చనిపోయాడని నమ్మించే ప్రయత్నం చేశారని దర్యాప్తులో అతను కొట్టి చంపబడ్డాడని తేలిందన్నారు. అయినప్పటికీ జగన్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్లేదని దళితులకు జగన్ ప్రభుత్వంలో తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు . కూటమి ప్రభుత్వం సుభిక్ష పరిపాలన అందిస్తోంది. దళితులకు రక్షణ కల్పిస్తూ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోంని దళితుల పట్ల అంకితభావంతో చిత్తశుద్ధిగా వ్యవహరిస్తుందని ముమ్మిడివరం నియోజకవర్గ దళిత నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జక్కల ప్రసాద్, తాడి నరసింహారావు, గొలకోటి దొరబాబు గుబ్బల మూర్తి కట్టా సత్తిబాబు, అర్ధాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణ కుమార్, వెంట్రు సుధీర్, మిమ్మితి చిరంజీవి, గొల్లపల్లి గోపి, విళ్ళ వీరస్వామి నాయుడు యాళ్ల ఉదయ్, దాట్ల బాబు,రెడ్డి శ్రీను, రెడ్డి సుబ్బారావు, సానబోయిన సోమయ్య, జనపల్లి సత్యనారాయణ మాస్టర్, కాకి మాణిక్యం, మొదలగు వారు పాల్గొన్నారు.

# దళిత వ్యతిరేకి జగన్

- దళితులకు అన్యాయం చేసిన జగన్ పాలన
- ముమ్మిడివరం నియోజకవర్గం దళితులు నిర్వహించిన ప్రెస్ మీట్ లో వైసిపి పార్టీపై మండిపడిన
- రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ మరియు దళిత నాయకులు



**ముమ్మిడివరం మే 20:** వైసిపి ప్రభుత్వ పాలనలో దళితులకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ మండిపడ్డారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదని ముమ్మిడివరం నియోజకవర్గ దళిత నాయకులు విమర్శించారు. బుధవారం ముమ్మిడివరం టిడిపి కార్యాలయంలో దళిత నాయకులు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో గత వైసిపి ప్రభుత్వం దళిత వ్యతిరేక పాలన సాగించిందని, దళితులకు సంబంధించిన పథకాలు రద్దు చేశారని విమర్శించారు. దళితులపై దాడులు, అత్యాచారాలు అధికమయ్యాయని, జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కరోనా సమయంలో పీపీఈ కిట్లు లేవని డాక్టర్ సుధాకర్ తెలియజేసినందుకు అతనిపై కేసులు పెట్టి మానసికంగా హింసించి ఆయన మృతికి పరోక్షంగా కారణమయ్యారని ఆరోపించారు. ఎమ్మెల్సీ అనంత బాబు వద్ద డ్రైవర్‌గా పనిచేసిన వీధి సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేస్తే జగన్ మౌనం వహించారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అనంత బాబుకు, వీధి సుబ్రహ్మణ్యం మధ్య వివాదాలు తలెత్తిన కారణంగానే అతను చంపబడ్డాడని ఆరోపణలు వచ్చాయని తెలిపారు. మొదట్లో అతను ప్రమాదంలో చనిపోయాడని నమ్మించే ప్రయత్నం చేశారని, దర్యాప్తులో అతను కొట్టి చంపబడ్డాడని తేలినా జగన్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. దళితులకు జగన్ ప్రభుత్వంలో తీరని అన్యాయం జరిగిందని దళిత నాయకులు మీడియా ముఖంగా తెలియజేశారు. కూటమి ప్రభుత్వం సుభిక్ష పరిపాలన అందిస్తోందని, దళితులకు రక్షణ కల్పిస్తూ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని చెప్పారు. దళితుల పట్ల అంకితభావంతో, చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని ముమ్మిడివరం నియోజకవర్గ దళిత నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జక్కల ప్రసాద్, తాడి నరసింహారావు, గొలకోటి దొరబాబు, గుబ్బల మూర్తి, కట్టా సత్తిబాబు, అర్ధాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణ కుమార్, వెంట్రు సుధీర్, మిమ్మితి చిరంజీవి, గొల్లపల్లి గోపి, విళ్ళ వీరస్వామి నాయుడు, యాళ్ల ఉదయ్, దాట్ల బాబు, రెడ్డి శ్రీను, రెడ్డి సుబ్బారావు, సానబోయిన సోమయ్య, జనపల్లి సత్యనారాయణ మాస్టర్, కాకి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఇంధనంగా మారుతున్న క్రీడా ఈవెంట్లు



- అంతర్జాతీయ క్రికెట్ మ్యాప్‌పై వైజాగ్
- క్రీడా రంగంలో కొత్త ప్రమాణాలు
- పరిశ్రమలుగా రూపుదిద్దుకుంటున్న క్రీడలు
- కొత్త అడుగులు వేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్
- క్రియాశీలకంగా సానాసతీష్

**అమరావతి (ఉషశ్రీ ప్రతినిధి)** మే 20 ఆధునిక భారత రాజకీయాల్లో ప్రజాప్రతినిధుల పాత్ర కేవలం విధానాలకే పరిమితం కాకుండా, రంగాల వారీగా మార్పులను తీసుకురావడంలోనూ విస్తరించాల్సిన అవసరం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ సభ్యుడిగా, క్రీడా పరిపాలనలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ రెండు వేదికలపై సమాంతరంగా ప్రభావం చూపిస్తున్న వ్యక్తిగా సానా సతీష్ బాబు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. ఆయన పని విధానం ఒక సాంప్రదాయ రాజకీయ నాయకుడి పరిమితులను దాటి, వ్యవస్థలను మార్చే దిశగా సాగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత సతీష్ బాబు తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర క్రీడా రంగంలో స్పష్టమైన మార్పును తీసుకొచ్చాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతుల అభివృద్ధి, నిర్వహణలో పారదర్శకత, ఈవెంట్ మేనేజ్‌మెంట్ లో ప్రణాళికాబద్ధత---ఈ మూడు అంశాలను సమన్వయం చేస్తూ ఆయన వ్యవహరించిన తీరు, తక్కువ కాలంలోనే ఫలితాలు ఇచ్చింది. ఏసీఏ -- వీడీసీఏ క్రికెట్ స్టేడియం గత దశాబ్దంలో పరిమిత మ్యాచ్‌లకు మాత్రమే ఆతిథ్యం ఇచ్చిన వేదికగా ఉండగా, 2025 సంవత్సరంలోనే దాదాపు 10 ప్రధాన మ్యాచ్‌లు నిర్వహించడం ఒక వ్యూహాత్మక మార్పుకు నిదర్శనం. బీసీసీఐతో ఉన్న సమన్వయం, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీలో ఆయన పాత్ర--- ఈ రెండూ కలిసి వైజాగ్‌కు అధిక ప్రాధాన్యతను తీసుకువచ్చాయి. ఉమెన్స్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు, అంతర్జాతీయ మ్యాచ్‌లు, ఐపీఎల్ పోటీలు---ఇవి అన్నీ ఒకే ఏడాదిలో జరగడం, కేవలం నిర్వహణ సామర్థ్యం మాత్రమే కాదు, దౌత్యపరమైన నైపుణ్యాన్ని కూడా సూచిస్తోంది.

**ఆర్థిక ప్రభావం- క్రీడలు ఒక ఇండస్ట్రీగా :** క్రీడా ఈవెంట్లు కేవలం వినోదం కాదు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఇంధనం. మ్యాచ్‌ల నిర్వహణలో భాగంగా హాస్పిటాలిటీ, లాజిస్టిక్స్, సాంకేతిక సేవల ద్వారా 1,500--2,000 మందికి ఉపాధి కల్పించబడుతోంది. ప్రత్యక్షంగా రూ.5 కోట్ల వరకు జీఎస్టీ ఆదాయం రావడం, పరోక్షంగా టూరిజం, రవాణా, స్ట్రీట్ వెండింగ్ రంగాల్లో 80--95% వ్యాపార వృద్ధి నమోదు కావడం---ఇది క్రీడలను ఒక ఆర్థిక డ్రైవర్‌గా మలచిన మోడల్‌గా చెప్పవచ్చు.

**విశాఖ- ఐటీ హబ్ నుంచి స్పోర్ట్స్ హబ్ వైపు :** విశాఖ నగరాన్ని ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చంద్రబాబు చేపడుతున్న ప్రయత్నాలకు అనుసంధానంగా, సతీష్ బాబు క్రీడా రంగంలో సమాంతర అభివృద్ధిని ముందుకు తీసుకువెళు తున్నారు. ఇది నగర అభివృద్ధిని బహుముఖ దిశలో తీసుకెళ్లే సమగ్ర వ్యూహంగా కనిపిస్తోంది. ఐపీఎల్ ఫ్యాన్ పార్క్---క్రీడను ప్రజలకు దగ్గర చేయడం ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌ను కాకినాడలో ఏర్పాటు చేయడం ద్వారా క్రీడను స్టేడియం గోడల నుంచి బయటకు తీసుకువచ్చారు. భారీ ఎల్ఈడీ స్క్రీన్లు, వినోద కార్యక్రమాలు, కుటుంబాలకు అనువైన వాతావరణం---ఈ అన్నింటి ద్వారా సాధారణ ప్రజలకు ఉచితంగా మ్యాచ్ అనుభూతిని అందించడం ఒక సామాజిక-సాంస్కృతిక కార్యక్రమంగా మారింది. ఇది క్రీడల సామాజిక వ్యాప్తిని పెంచే మోడల్‌గా చూడవచ్చు.

**క్రీడా మౌలిక వసతుల విస్తరణ :** రాష్ట్రంలో ఉన్న క్రీడాకారుల వసతి గృహాల సంఖ్యను 4 నుంచి 10కి పెంచాలని పార్లమెంట్‌లో ఆయన చేసిన డిమాండ్, దీర్ఘకాలిక దృష్టిని సూచిస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో హాస్టళ్లు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటైతేనే ప్రతిభకు సరైన వేదిక లభిస్తుందని ఆయన భావన. అదేవిధంగా హాకీ కోసం నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కాకినాడలో ఏర్పాటు చేయించడం, ఖేలో ఇండియా కేంద్రాల విస్తరణ, రాయలసీమలో స్పోర్ట్స్ ఆథారిటీ అఫ్ ఇండియా శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కృషి---ఇవి అన్నీ సమగ్ర క్రీడా ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశలో అడుగులు.



**పార్లమెంటరీ జోక్యం- క్రీడా రంగానికి దిశానిర్దేశం :** క్రీడా మౌలిక వసతులు, శిక్షణా కేంద్రాలు, నిధుల కేటాయింపులపై రాజ్యసభలో ఆయన లేవనెత్తిన ప్రశ్నలు కేంద్ర దృష్టిని ఆకర్షించాయి. ఈ సందర్భంలో కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవియా వెల్లడించిన వివరాలు దేశవ్యాప్తంగా క్రీడా రంగానికి భారీ నిధులు కేటాయించబడుతున్నాయనే విషయాన్ని స్పష్టం చేశాయి. పథకాల ఆధారంగా నిధుల కేటాయింపు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రాలు చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని కూడా ఇది సూచిస్తోంది.

**క్రీడాకారుల సంక్షేమం- పాలసీ నుంచి ప్రాక్టీస్ వరకు :** పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జాతీయ క్రీడాకారుల సంక్షేమ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా క్రీడాకారులకు ఆర్థిక భరోసా కల్పించబడుతోంది. డీబీటీ విధానం ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవడం పారదర్శకతను పెంచింది. ఈ విధానాల అమలులో రాష్ట్రానికి మరింత ప్రయోజనం చేకూరేలా ఆయన నిరంతరం ప్రయత్నిస్తున్నారు. సానా సతీష్ బాబు క్రీడా రంగంలో చూపుతున్న చొరవను ఒకే కోణంలో అర్థం చేసుకోవడం కష్టం. ఇది కేవలం మ్యాచ్‌లను తీసుకురావడం కాదు; ఇది ఒక సమగ్ర వ్యూహం---ఇన్ఫ్రాస్ట్రక్చర్, పాలసీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్, యువత శిక్షణ, ఆర్థిక ప్రభావం---ఈ అన్నింటిని కలిపిన ఒక ఎకోసిస్టమ్ నిర్మాణం. రాజకీయ నాయకత్వం, క్రీడా పరిపాలన కలిసినప్పుడు ఎలా ఫలితాలు వస్తాయో చూపించే మోడల్‌గా ఇది నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో "క్రీడా కేంద్రంగా" నిలబెట్టాలనే లక్ష్యం ఇప్పుడే రూపుదిద్దుకుంటోంది---అది భవిష్యత్తులో మరింత స్పష్టంగా కనిపించే అవకాశముంది.



# శ్రీశ్రీశ్రీ రాచూరి పెద్దమ్మ తల్లి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలి - దద్దాల నారాయణ యాదవ్.





**ఉష శ్రీ ఆర్ సి ఇంచార్జి కనిగిరి యాటా రాఘవేంద్ర.** సిఎస్ పురం మండలం, డీజీ పేట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ రాచూరి పెద్దమ్మ తల్లి 12వ వార్షికోత్సవ తిరునాళ్ల మహోత్సవం లో బుధవారం సాయంత్రం వైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజరులు వేద మంత్రోచ్చారణ చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కమిటీ సభ్యులు అమ్మ వారి శేష వస్త్రం తో ఘనంగా సత్కరించారు. శ్రీశ్రీశ్రీ రాచూరి పెద్దమ్మ తల్లి అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మరియు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దద్దాల నారాయణ యాదవ్ ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో మితికాల గురవయ్య,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి బత్తుల దేవరాజు, మన్నేపల్లి పెద్దన్న,బత్తుల మాలకొండయ్య, షేక్ గౌస్, చీపి వెంకటరమణయ్య, చెవుల శ్రీను, మల్లెబోయిన నరసింహులు, బండారు తిరుపతయ్య, బండారు పెద్ద కొండయ్య, బండారు చిన్న కొండయ్య, బండారు వెంకటాద్రి, బండారు కొండయ్య, బండారు శ్రీను, ఇండ్ల బాలరాజు, ఇసుకపల్లి మధు, బండారు శేఖర్, ఇసుకపల్లి వెంకట నరసయ్య, బండారు రమేష్, గంజరపల్లి కేశవరావు, బండారు మురళి, కువారపు రాజేష్, వారపు కృపారావు, ఉర్లగంటి ఏడుకొండలు, బక్క దేవదానం, బక్క భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల ఫ్యాక్టరీలో జరిగిన విషాద ఘటనలో ఒక కూలీ మృతి





**భీమవరం: (ఉషశ్రీ)మే 20** వివరాలలోకి వెళితే, భీమవరం ఆరేటినగర్ లో పాత రైస్ మిల్లులో నడుస్తున్న రొయ్యల ప్రాసెసింగ్ ఫ్యాక్టరీకి సంబంధించిన డ్రైన్‌లో సీల్టు తొలగింపు పనులు నిర్వహిస్తున్న సమయంలో విషవాయువు ప్రభావానికి ముగ్గురు కూలీలు గురయ్యారు. అక్కడ పనిచేస్తున్న ఇతర కార్మికులు, స్థానికులు వెంటనే స్పందించి అస్వస్థతకు గురైన కూలీలను ఉండి రోడ్డులోని రాజర్షి ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ వలపు వెంకన్న అనే కూలీ మృతి చెందారు. మరో ఇద్దరు కూలీలు వలపు రాజు, బత్తుల ప్రభాకర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు గుండుగొలను గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, డీఎస్పీ రఘువీర్ విష్ణు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి వైద్యుల నుండి వారి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి సిబ్బందిని ఆదేశించారు. తదుపరి అధికారులు సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై వివరాలు అరాతీశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నూతన వధువు సింధూర ను ఆశీర్వదించిన దద్దాల

**ఉష శ్రీ ఆర్ సి ఇంచార్జి కనిగిరి యాటా రాఘవేంద్ర.** హెచ్ఎం పాడు మండలం,వేములపాడు గ్రామంలో మల్లెల కొండయ్య- ఎలిషమ్మ గార్ల కుమార్తె సింధూర వివాహ వేడుకలో బుధవారం మండల పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నూతన వధువును ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,గుంటక రమణారెడ్డి, శ్యామల సాంబ రెడ్డి,మద్ది తిరుపతయ్య,సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,పల్లపోలు శ్రీనివాస్ రెడ్డి,కొండపరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,మాలపాటి వెంకటరామిరెడ్డి,సానికొమ్ము వెంకటస్వామి రెడ్డి,రుద్రపాటి సాల్మన్ రాజు,మల్లెల వెలుగొండయ్య, కలుకూరి చిన్నయ్య,భూతపాటి దేవయ్య, భూతపాటి సురేష్,భూతపాటి బాలయేసు,కత్తి మరియబాబు,కత్తి అసోరా, కొల్లూరి శివ,తానిగుండాల తిరుపతిరెడ్డి,కంది నారాయణరెడ్డి, ఇట్టం కృష్ణ, రాప్తాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన ఏఎంసి వైస్ ఛైర్మన్ పాలపర్తి, వాటర్ షెడ్ అధికారులు

**ఉష శ్రీ ఆర్ సి ఇంచార్జి కనిగిరి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కందుకూరు రోడ్డు నందు కల కొత్తచెరువు అభివృద్ధి పనులను బుధవారం కనిగిరి ఏఎంసి వైస్ ఛైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, వాటర్ షెడ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్.కె నజీముద్దీన్, జూనియర్ ఇంజనీర్ ఏ మల్లికార్జున, టెక్నికల్ ఆఫీసర్ ఎస్ కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాలపర్తి మాట్లాడుతూ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాలనలో పామూరు మండలం లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అందులో భాగంగా కొత్తచెరువు అభివృద్ధి మరియు వాకింగ్ ట్రాక్ నిర్మాణపు పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు



# గంగాలమ్మ జాతరకు పోలీసుల పకడ్బందీ భద్రత: డ్రోన్‌లు, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు



**మారేడుమిల్లి, మే 19.05.2026 ఉష శ్రీ ప్రతినిధి** పోలవరం జిల్లా ప్రసిద్ధి గాంచిన మారేడుమిల్లి గంగాలమ్మ జాతర సందర్భంగా పోలీసు శాఖ పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రంపచోడవరం డీఎస్పీ శ్రీ అష్రాఫ్ అలీ నేతృత్వంలో సోమవారం మారేడుమిల్లిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఏటా వేలాది మంది భక్తులు హాజరయ్యే ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించారు. జాతర ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలు, భక్తులు అధికంగా సంచరించే ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. భక్తుల భద్రతతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం డ్రోన్ కెమెరాలతో గగనతల నిఘా ఏర్పాటు చేశారు. డ్రోన్ల ద్వారా మొత్తం జాతర ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ తనిఖీల్లో మారేడుమిల్లి ఎస్సై ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు స్పెషల్ పార్టీ బృందాలు, సాయుధ బలగాలు కూడా పాల్గొన్నాయి. అనుమానిత వ్యక్తుల కదలికలు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ అష్రాఫ్ అలీ మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. జాతర సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రెవెన్యూ, వైద్య, దేవాదాయ శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. భక్తులు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఎండ తీవ్రత నైపథ్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేసిన ఏ.బీ.వీ.పీ సభ్యులు



**ఉష శ్రీ పామూరు ప్రతినిధి :** వేసవి తాపం మరియు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, పాదచారుల మరియు ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి పామూరు పట్టణంలోని మమ్మీ డాడీ సెంటర్ నందు ఏ.బీ.వీ.పీ సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మానవసేవే మాధవ సేవ! పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా, బాటసారుల,మరియు ప్రయాణికుల దాహం తీర్చడానికి ఏబీవీపీ సభ్యులు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాని పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బత్తుల రామాంజనేయులు, పవన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, అభిలాష్, జస్వంత్, నవదీ, చక్రి, సాయి, లోకేష్, రత్తయ్య, దాసరి మహేష్, ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు తో మాట్లాడుతున్న బిగ్ బాస్ ఆదిరెడ్డి

## సీఎం చంద్రబాబుతో చిట్ చాట్ లో పాల్గొన్న బిగ్ బాస్ ఆదిరెడ్డి



**ఉష శ్రీ వరికుంటపాడు ప్రతినిధి** బాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో బిగ్ బాస్ ఆదిరెడ్డి 30 నిమిషాలు చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్నటువంటి సమస్యల గురించి పలు విషయాలను చర్చించారు. జిల్లాలో యూట్యూబర్స్ ను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను అందించడంతోపాటు వారికి కావలసినటువంటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల కు ఆదేశాలను జారీ చేశారు. అనంతరం బిగ్ బాస్ ఆదిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండేటువంటి యూట్యూబర్స్ అందరూ కూడా గ్రామాలలో పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారిని ఉన్నత స్థానాలకు తీసుకొని వెళితే బాగుంటుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించే రాష్ట్రంలో జరిగినటువంటి ఏదో ఒక సమావేశంలో ఈ విషయాన్ని అందరి దృష్టికి తీసుకువెళ్లే దత్తత తీసుకునే కార్యక్రమానికి యూట్యూబర్స్ శ్రీకారం చుట్టే విధంగా ప్రోత్సహిస్తామని సూచించారు అన్నారు. ప్రతి ఒక్క యూట్యూబ్ ని ఆప్యాయంగా పలకరిస్తూ పేరుపేరునా ఎలా ఉన్నారని యోగక్షేమాలను అడిగి తెలుసుకుని అరగంటసేపు సుదీర్ఘ మంతనాలు జరిపారు.

# కార్ల కంపెనీ ఎకౌంటు మేనేజర్ అదృశ్యం



**విశాఖపట్నం ఉష శ్రీ ప్రతినిధి :** నగరంలోని కార్ల కంపెనీలో అకౌంట్ మేనేజర్ గా పనిచేస్తున్న వ్యక్తి అదృశ్యం అయినట్టు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు బుధవారం పోలీసులు అందించిన వివరాల మేరకు, పెందుర్తి, సుజాతనగర్ లో నివాసం ఉంటున్న పసిగడుగుల సాయి సురేష్ (37) కొంతకాలంగా ఇండస్ట్రియల్ ఇస్టేట్ లోని ఓ కార్ల కంపెనీలో అకౌంట్ మేనేజర్ గా పనిచేస్తున్నాడు. ఈ నెల 15న ఆఫీసుకు చేరుకొని మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో బయటికి వెళ్లి సాయి సురేష్ అదృశమయ్యాడు. ఇంటికి కూడా చేరకపోవడంతో కుటుంబ సభ్యులు అతని కోసం వెతికిన ఫలితం లేకుండా పోయింది. దీంతో సాయి సురేష్ కనిపించడం లేదని భార్య షామిలి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ కే రవికుమార్ ఆధ్వర్యంలో కంచరపాలెం ఏఎస్ఐ ఎం రవిచంద్రరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# థలసేమియా చిన్నారులకై మహా రక్తదాన శిబిరం





- 100 కి పైగా యూనిట్ల రక్తం సేకరణ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ రాజశేఖరం

**కాకినాడ, మే 20 (ఉష శ్రీ ప్రతినిధి )** నగరంలోని థలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్‌లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహించిన మహా రక్తదాన శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో దాతల నుండి 100 కి పైగా యూనిట్లరక్తాన్నిసేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్సీ రాజశేఖరం విచ్చేసి, రిబ్బన్ కట్చేసిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న థలసేమియా చిన్నారుల కోసం చేయూత చారిటబుల్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఎంతగానో అభినందించారు. రక్తాన్ని ల్యాబొరేటరీలలో తయారు చేయలేమని, కేవలం మానవత్వంతో చేసే రక్తదానం ద్వారానే ప్రాణాలను కాపాడగలమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో ఒక విలక్షణమైన ఘట్టం చోటుచేసుకుంది. చేయూత చారిటబుల్ సొసైటీ ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ ఎం. రవికుమార్ స్వయంగా ముందుకు వచ్చి 64వ సారి రక్తదానం చేశారు. రవికుమార్ ఈ సుదీర్ఘ రక్తదాన ప్రయాణాన్ని మరియు సమాజం పట్ల ఆయనకున్న బాధ్యతను ఎమ్మెల్సీ రాజశేఖరం ప్రత్యేకంగా కొనియాడారు. కేవలం పిలుపునివ్వడమే కాకుండా, తానే స్వయంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారనిప్రశంసించారు. అనంతరం ఎం. రవికుమార్ గారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో థలసేమియా పిల్లలకు ఎదురవుతున్న తీవ్ర రక్త కొరతను తీర్చడానికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ పిలుపునందుకుని 100 మందికి పైగా స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేసినందుకు దాతలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదాతలందరికీ ఎమ్మెల్సీ రాజశేఖరం గారి చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసా పత్రాలు మరియు చేయూత జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, మరియు చేయూత చారిటబుల్ సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దాతలు అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయం





**భీమవరం: ( ఉషశ్రీ)మే 20:** భీమవరం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కంకిపాడు మండలం తెన్నేరు గ్రామానికి చెందిన దాత దేవినేని మధుసూదన రావు అందజేసిన పుస్తకాలను జిల్లా పరిధిలోని 31 గ్రంథాలయాలకు పంపిణీ చేశారు. మొత్తం 6 విభాగాలకు చెందిన 250 పుస్తకాలను గ్రంథాలయ లైబ్రేరియన్లకు ఆయన బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దాత అందజేసిన పుస్తకాలలో పద్య పారిజాతాలు, మహాత్ముని అడుగు జాడలు, బాలల గేయాలు, బతుకు పాఠాలు, ఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలి, గాంధీ మహాత్ముని దృష్టిలో విద్య, పర్యావరణం--పరిశుభ్రత తదితర పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. ఈ పుస్తకాలు విద్యార్థులు, యువత, సాధారణ పాఠకులకు విజ్ఞానాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రతిరోజూ విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థుల ఆలోచనా విధానం, మానసిక వికాసం మెరుగుపడటంతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక విలువలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాలలో పాల్గొంటున్న ప్రతి విద్యార్థి ఇటువంటి పుస్తకాలను చదివి తమ విజ్ఞానాన్ని మరింత విస్తరించుకోవాలని కోరారు. శిబిరాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక చైతన్యం కలగడంతో పాటు వారి ప్రతిభను ప్రదర్శించుకునే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. జిల్లాలోని 31 గ్రంథాలయ సంస్థలలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు జూన్ 6వ తేదీ వరకు కొనసాగనున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న శిబిరాలకు తీసుకువెళ్లి సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. అలాగే దాతలు అందజేసే పుస్తకాలను గ్రంథాలయ రికార్డులలో నమోదు చేసి, వాటి నిర్వహణను సక్రమంగా చేపట్టాలని గ్రంథాలయ సిబ్బందికి సూచించారు. వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలు ఒకే చోట లభించే కేంద్రాలుగా గ్రంథాలయాలు నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ పశ్చిమగోదావరి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు, జిల్లా పరిధిలోని గ్రంథాలయాల లైబ్రేరియన్లు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమలు, స్టార్టప్ సంస్థల అభివృద్ధికి సాంకేతిక ఆవిష్కరణలు కీలకం





**భీమవరం: (ఉషశ్రీ)మే 20:** ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా ఉత్పత్తుల నాణ్యత పెరగడంతో పాటు మార్కెట్ విస్తరణ, ఉపాధి అవకాశాల సృష్టి సాధ్యమవుతుందని తెలిపారు. భీమవరంలోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో బుధవారం భారత ప్రభుత్వ శాస్త్ర ఒ సాంకేతిక మంత్రిత్వ శాఖకు చెందిన డీఎస్ఐఆర్ సంస్థ ఆధ్వర్యంలోని ఎన్ఆర్‌డీసీ, ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆవిష్కరణల ద్వారా ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌ల బలోపేతం -- మేధో సంపత్తి హక్కులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ మరియు వాణిజ్యీకరణ" అంశంపై అవగాహన కార్యక్రమానికి ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలు నూతన ఆలోచనలతో ముందుకు రావాలని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధునిక టెక్నాలజీ వినియోగంతో ఉత్పత్తి ప్రక్రియలో సమయం, వనరుల వృథాను తగ్గించి తక్కువ వ్యయంతో అధిక నాణ్యత గల ఉత్పత్తులు తయారు చేయవచ్చని తెలిపారు. "కాస్ట్ ఎఫెక్టివ్ ప్రొడక్షన్" ద్వారా పరిశ్రమలు అధిక లాభాలను ఆర్జించగలవని పేర్కొన్నారు. స్టార్టప్‌ల అభివృద్ధికి ఇంక్యుబేషన్ సెంటర్లు, డిజిటల్ మార్కెటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగించుకోవడం ద్వారా పరిశ్రమలు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోగలవని అన్నారు. ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలు, యువత స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ యూనిట్లకు ప్రభుత్వం ద్వారా రుణ సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు, సబ్సిడీలు మరియు మార్కెటింగ్ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించడం, విద్యుత్, ముడి సరుకు మరియు కార్మిక వ్యయాలను తగ్గించడం ద్వారా పరిశ్రమలు అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. ఈ సందర్భంగా చిన్న పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, యువతకు స్వయం ఉపాధి ప్రోత్సాహం, సాంకేతిక అభివృద్ధి మరియు ఎగుమతుల ప్రోత్సాహం వంటి అంశాలపై విశాఖపట్నం ఎన్ఆర్‌డీసీ సైంటిస్ట్ ఒ ఇన్‌ఛార్జ్ భవ్య మంజీర, ఎన్ఆర్‌డీసీ ప్రాజెక్ట్ హెడ్ భువనేశ్వర్ సుధ, యువ పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించారు. పాల్గొన్న యువ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక "ఐపీ ఒ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ క్లినిక్" ద్వారా మేధో సంపత్తి హక్కులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, పరిశ్రమల వాణిజ్యీకరణకు సంబంధించిన అంశాలపై మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. తోలుత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యంఎస్.యం.ఇ స్టాల్ ను ఇన్చార్జి జిల్లా కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఏపీ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ సత్య నారాయణ మూర్తి, విశాఖపట్నం అసిస్టెంట్ మేనేజర్ జి.సంతన్ కుమార్, పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, రైస్ మిల్లర్స్ ప్రతినిధులు, యువ ఆవిష్కర్తలు పాల్గొన్నారు.

# అన్ని శాఖలు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలి



**భీమవరం: ( ఉషశ్రీ)మే 20:** జిల్లా కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో బుధవారం "పాజిటివ్ పబ్లిక్ పర్‌సెప్షన్" అంశంపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాల అమలు తీరు, ప్రజల్లో ప్రభుత్వంపై ఏర్పడుతున్న అభిప్రాయాలు, సేవల అందుబాటు, శాఖల పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం, సానుకూల దృక్పథం పెంపొందించేందుకు ప్రతి శాఖ మరింత బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా, వేగవంతంగా, ప్రజలకు సులభంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏపీ పాజిటివ్ పబ్లిక్ పర్‌సెప్షన్ పోర్టల్‌లో త్రైమాసిక, నెలవారీ క్యశ్చనీర్ విధానంలో సేకరించిన వివరాల ఆధారంగా శాఖల వారీగా ప్రజల అనుకూల, ప్రతికూల స్పందనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఐసిడిఎస్, రవాణా శాఖల పనితీరును జూన్ నెల నాటికి మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకతతో పాటు వేగం కూడా ఉండాలని, ప్రతి అధికారి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు అధికారులు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరిస్తే ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి



కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు విస్తృతంగా తెలిసేలా సోషల్ మీడియా, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ లక్ష్యాలు సమర్థవంతంగా అమలవుతాయని అన్నారు. తదుపరి నిర్వహించనున్న సమీక్ష సమావేశానికి శాఖల వారీగా పనితీరు నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణతో పాటు ఏపీఎస్‌ఆర్టీసీ, పంచాయతీరాజ్, మైన్స్, రిజిస్ట్రేషన్, వైద్య ఆరోగ్య, ఫైర్, రవాణా, సివిల్ సప్లై, విద్యాశాఖ, సర్వ శిక్ష అభియాన్, ఆర్ అండ్ బి, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఇరిగేషన్, టూరిజం, డ్వామా, ఆర్డబ్ల్యుఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సుండిపెంట భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు జిల్లా కలెక్టర్..!!





## రూ.10 కోట్లతో సుండిపెంటలో రోడ్లు తాగునీటి అభివృద్ధి పనులు వేగవంతం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..!!

**శ్రీశైలం మండలం ఉష శ్రీ మే:20:** శ్రీశైలం డ్యామ్ పరిసర ప్రాంతాల అభివృద్ధి, భూముల వినియోగం, ప్రభుత్వ ప్రణాళికలు మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. మంగళవారం సున్నిపెంటలో రూ.10 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆస్తులన్నీ ప్రజలకే చెందుతాయని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీలు, ఆసుపత్రులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సున్నిపెంట ప్రాంతంలో మరిన్ని డ్రైనేజీలు, అంతర్గత రహదారుల అవసరం ఉన్నట్లు గుర్తించామని, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసి, త్వరలోనే పరిపాలనా మంజూరులు పొందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'జలహారతి' కార్యక్రమం సందర్భంగా శ్రీశైలం డ్యామ్ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు, స్థానిక ఎమ్మెల్యే ప్రాంత అభివృద్ధి అవసరాలు, రహదారుల పరిస్థితిని వివరించారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు శ్రీశైలం డ్యామ్ నిర్మాణ చరిత్రను ప్రస్తావిస్తూ, 1963 జూలై 19న డ్యామ్‌కు పునాది పడిందని గుర్తు చేశారు. అప్పట్లో ఈ ప్రాంతం మొత్తం అటవీ శాఖ పరిధిలో ఉండేదని, రిజర్వ్ ఫారెస్ట్ మరియు వైల్డ్‌లైఫ్ శాంక్చురీ నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. అనంతరం డ్యామ్ నిర్మాణ అవసరాల కోసం అటవీ భూమిని డీ-రిజర్వ్ చేసి, 1964 నుంచి 1968 మధ్యకాలంలో సుమారు 1468 ఎకరాలను శ్రీశైలం డ్యామ్ నిర్మాణానికి కేటాయించారని, ప్రస్తుతం ఆ భూములు నీటి పారుదల శాఖ పరిధిలో ఉన్నాయని వివరించారు ఇటీవల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించిన భూసర్వేలో కొండవాలు ప్రాంతాల్లో భూమి జారిపోవడంతో ప్రస్తుతం 1427 ఎకరాల 24 సెంట్ల భూమి అందుబాటులో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సర్వే ప్రకారం ఈ ప్రాంతంలో ఇళ్లు, వాణిజ్య సముదాయాలు కలిపి మొత్తం 5,824 నిర్మాణాలు ఉండగా, 22 వేలకుపైగా జనాభా నివసిస్తున్నట్లు వెల్లడించారు. డ్యామ్ నిర్మాణం మరియు కాలువల నిర్మాణానికి సుమారు 450 ఎకరాల భూమిని వినియోగించారని తెలిపారు. మిగిలిన భూమిలో ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల కోసం వివిధ కేడర్లకు చెందిన సిబ్బందికి సుమారు 2,360 క్వార్టర్స్ నిర్మించారని కలెక్టర్ చెప్పారు. అదనంగా పాఠశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు, ఆసుపత్రి, పోస్టాఫీస్, బ్యాంకులు తదితర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు భూములను కేటాయించారని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన ప్రజలు కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములయ్యారని పేర్కొన్నారు

**సున్నిపెంట వాస్తవ్యులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తా జిల్లా కలెక్టర్..!** సున్నిపెంట ప్రాంత భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను సేకరించే ప్రక్రియను ప్రజల సౌలభ్యం దృష్ట్యా పొడిగించామని, ఇంకా సమస్యలపై దరఖాస్తులు ఇవ్వని వారికి గురు, శుక్ర, శనివారాల వరకు అదనపు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిపత్రం, రిటన్ స్టేట్మెంట్‌ను సమగ్రంగా పరిశీలించి క్రోడీకరించి ప్రభుత్వం మరియు గౌరవ న్యాయస్థానానికి పూర్తి స్థాయి నివేదిక సమర్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు. గతంలో జారీ చేసిన జీవోలు, రెగ్యులరైజేషన్ విధానాలు, ప్రభుత్వ ఉత్తర్వులను సమగ్రంగా అధ్యయనం చేసి, సున్నిపెంట వాస్తవ్యులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

**ఉద్యోగులు లేదా రిటైర్డ్ ఉద్యోగులు అనే తేడా లేకుండా ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్..!** ఉద్యోగులు లేదా రిటైర్డ్ ఉద్యోగులు అనే తేడా లేకుండా, ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు 125 ఎకరాల భూమి, సుమారు 2,300 ఇళ్లను సర్వే పరిధిలోకి తీసుకున్నామని, మిగిలిన ప్రాంతాలపై కూడా పూర్తి స్థాయి హోలిస్టిక్ అధ్యయనం చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలు రిటన్ స్టేట్మెంట్ సమర్పించినందుకే వెంటనే ఖాళీ చేయించే పరిస్థితి ఉండదని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఈ ఏడాది రోడ్ల నిర్మాణానికి కేటాయించిన రూ.25 కోట్లలో దాదాపు రూ.10 కోట్లు సున్నిపెంట ప్రాంతానికే మంజూరు కావడం ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు

**ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుంది ప్రజలు భయాందోళన చెందవద్దు ఎమ్మెల్యే బుడ్డా..!** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ, సున్నిపెంట గ్రామ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు అందజేస్తున్న నోటీసులను స్వీకరించి, ప్రభుత్వం గతంలో జారీ చేసిన ఇంటి పట్టాలు, సంబంధిత పత్రాలను సమాధానంగా సమర్పించాలని ప్రజలకు సూచించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సున్నిపెంట ప్రజలకు అన్యాయం జరగనివ్వబోమని, గ్రామ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రోడ్లు, త్రాగునీటి సదుపాయాల కోసం రూ.10 కోట్లు మంజూరు చేశామని, త్వరలోనే ఇంటింటికీ కుళాయి ద్వారా ప్రతిరోజూ తాగునీరు అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామంలోని ఎక్కువ భాగం వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన పనులను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ, పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా వైభవంగా స్వర్ణరథోత్సవం

- గంగాధర మండపం నుండి నంది మండపం వరకు సాగిన ఆది దంపతుల స్వర్ణరథం..!
- స్వర్ణరథంలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చిన శ్రీస్వామి అమ్మవారు..!
- పాల్గొన్న టెంపుల్ ఈవో శ్రీనివాసరావు దంపతులు అర్చకులు అధికారులు భక్తులు,స్థానికులు పాల్గొన్నారు..!



**శ్రీశైల దేవస్థానం ఉష శ్రీ మే:20:** నంద్యాల జిల్లా శ్రీశైల మహా క్షేత్రంలో ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీస్వామి అమ్మవార్లకు స్వర్ణరథోత్సవం వైభవంగా నిర్వహించారు ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు.అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని ,అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని,దేశంలో అగ్నిప్రమాదాలు,వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది గంగాధర మండపం నుంచి నందిమండపం, మళ్లీ నంది మండపం నుండి గంగాధరం మండపం వరకు వరకు ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహించారు స్వర్ణ రథోత్సవంలో వందలాదిగా స్థానికులు భక్తులు తరలివచ్చి స్వర్ణ రథోత్సవాన్ని తిలకించారు స్వర్ణ రథోత్సవంలో ఆశీనులై స్వామి అమ్మవార్లు ఆలయ ప్రధాన వీధిలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం,తప్పెట చిందులు,జానపద కళారూపాలు సంప్రదాయ నృత్యం చేశారు స్వర్ణరథోత్సవం కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు దంపతులు అర్చకస్వాములు,దేవస్థానం సిబ్బంది పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు





# అన్నప్రసాద వితరణ పథకానికి భక్తులు విరాళం



**శ్రీశైల దేవస్థానం ఉష శ్రీ మే:20:** శ్రీశైలం దేవస్థానం వారు నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ పథకానికి విజయ భాస్కర రెడ్డి, హైదరాబాద్ వారు బుధవారం అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు

# ఢిల్లీలో బీజేపీ ముఖ్య నాయకులను కలిసిన గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్



**గిద్దలూరు ఉష శ్రీ మే 20;-** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఢిల్లీలోని ఆ పార్టీ ముఖ్య నాయకులు, కీలక బాధ్యుడైన హరిశరన్ దేవగణ్ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు చల్లా మధు గిద్దలూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు రాబోయే రోజుల్లో చేపట్టబోయే పార్టీ కార్యక్రమాలపై వారు చర్చించారు. గిద్దలూరు పట్టణంలో పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉదయ్ శంకర్‌కు పలు సూచనలు చేశారు.ఢిల్లీలో బీజేపీ ముఖ్య నాయకులను కలవడం పట్ల గిద్దలూరు నియోజకవర్గ బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# ప్రజా సమస్యల పై డిప్యూటీ కమిషనర్ కి వినతి

**శేరిలింగంపల్లి :** మియాపూర్ 108 డివిజన్ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్ , జాజిరావు రాము, దర్గా శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ప్రజలకు ఇబ్బందిగా మారిన రోడ్ల దుస్థితి, రోడ్డు రిపేర్ మరియు ప్యాచ్ వర్క్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకొని, రోడ్డు రిపేర్ మరియు ప్యాచ్ వర్క్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది.

# తెలంగాణ థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఇరు రాష్ట్రాల నేతల సందర్శన



**త్రిపురాంతకం ఉష శ్రీ మే 20 :-** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిష్ఠాత్మక థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఇరు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు సందర్శించారు. ఈ పర్యటనలో తెలంగాణకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు మాజీ సర్పంచ్ యధాటి సత్యపాల్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రత్యేకంగా విచ్చేసిన రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు గొట్టిముక్కల యోహాన్ పాల్గొన్నారు. పవర్ ప్లాంట్‌కు చేరుకున్న నాయకులకు అక్కడ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్లాంట్‌లో జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, ప్లాంట్ నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానం మరియు భవిష్యత్తు విస్తరణ ప్రణాళికల గురించి అధికారులు ఇరు రాష్ట్రాల నేతలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల యోహాన్ మాట్లాడుతూ.. సాంకేతిక రంగాన్ని మరియు విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడంలో ఇటువంటి ప్లాంట్లు ఎంతగానో దోహదపడతాయని కొనియాడారు. ఇరు రాష్ట్రాల మధ్య ఇలాంటి పారిశ్రామిక, సాంకేతిక అవగాహనలు మరింత అభివృద్ధికి బాటలు వేస్తాయని తెలంగాణ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పవర్ ప్లాంట్ ఉన్నతాధికారులు, యధాటి సత్యపాల్ బృందం మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మార్కాపూర్ జిల్లాకు హీట్ అలర్ట్, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - తహసీల్దార్ విజయభాస్కర్



**త్రిపురాంతకం ఉష శ్రీ మే 20 :-** మార్కాపురం జిల్లాలో రానున్న 5 రోజులపాటు ఎండలు ప్రభావం తీవ్రంగా ఉండనున్నట్లు రియల్ టైమ్ గవర్నెన్స్ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని 21మండలాలు డేంజర్ కేటగిరి (41లిజ నుండి 54లిజ)లో ఉండనున్నట్లు తెలిపింది. కావున త్రిపురాంతకం మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు అనవసరంగా బయట తిరగవద్దని, సాధ్యమైనంత వరకు తెల్లటి వస్త్రాలు ధరించాలని, ఎక్కువ త్రాగు నీరు సేవించాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దులు జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ కోరియున్నారు. దీని విషయమై అందరు గ్రామ రెవిన్యూ అధికారులు అన్ని గ్రామాలలో దండోరా ద్వారా, మరియు గ్రామములో గల దేవాలయాలు, మసీదులు, చర్చిలలో ఉన్న మైక్ ల ద్వారా విషయం యావాన్మాంది ప్రజలకు తెలియజేయాలనీ కోరడమైనది

# యువతికి బ్లాక్ మెయిల్.. బోరు బావిలో ముక్కలుగా యువకుడి మృతదేహం



**ఎర్రగొండపాలెం ఉష శ్రీ మే 20 :-** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం లో కొన్ని రోజులుగా కనిపించకుండా పోయిన యువకుడు ఆంజనేయులు దారుణ హత్యకు గురయ్యాడు. మే 13న అదృశ్యమై యువకుడి కోసం పోలీసులు కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఆ యువకుడు ప్రాణాలతో లేడని చేదు నిజం వెలుగులోకి వచ్చింది. పాత పరిచయాలు వ్యక్తిగత వివాదాల నేపథ్యంలోని ఈ దారుణం చోటు చేసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

**ప్లాన్ ప్రకారం హత్య :** యువతికి సంబంధించిన పాత వీడియోలను చూపిస్తూ ఆంజనేయులు కొంతకాలంగా బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ విషయంపై సదరు యువతీ కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం పెంచుకున్నారు. ఈ క్రమంలో యువతి ద్వారా ఆంజనేయులును రాత్రి సమయాల్లో ఇంటికి పిలిపించారు. అక్కడ యువతీ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కలసి అతడిపై విచక్షణారహితంగా దాడి చేసి ప్రాణాలు తీశారు. అనంతరం నేరాన్ని పక్కదారి పట్టించేందుకు యువకుడి మృతదేహాన్ని కత్తితో ముక్కలుగా నరికి ఆనవాళ్లు దొరకకుండా సమీపంలోని బోరు బావిలో పడేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బోరు బావిలో పడేసిన శరీర భాగాలను ప్రత్యేక కెమెరాల సహాయంతో వెలికి తీశారు అనంతరం పోస్టుమార్టంకు తరలించారు.

# కంభంలో భారీ ర్యాలీ నిర్వహించిన మెడికల్ స్టోర్స్ నిర్వాహకులు





**కంభం ఉష శ్రీ మే 20:-** దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ డీలర్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈరోజు కంభం సబ్ డివిజన్లోని మెడికల్ స్టోర్స్ నిర్వాహకులు స్వచ్ఛందంగా బుధవారం మెడికల్ స్టోర్స్ బంద్ చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రియా కార్డు ప్రదర్శిస్తూ ఆన్లైన్ అమ్మకాలు వెంటనే నిషేధించాలని, నకిలీ మందుల కంపెనీల తయారీని నిషేధించాలని, కార్పొరేట్ సంస్థల అడ్డగోలు డిస్కౌంట్లను నియంత్రించాలని, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం భారీ మానవహారం నిర్వహించారు. భారీ ర్యాలీతో చౌక్ సెంటర్ నుండి బస్ స్టాండ్ మీదుగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్ కు డిమాండ్లతో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబిసి మండలాల మెడికల్ స్టోర్స్ నిర్వాహకులు పాల్గొన్నారు

# బాల నాగేంద్ర వ్యాఖ్యలను ఖండించిన ఇమ్మడి కాశీనాథ్






## మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం

**మార్కాపురం ఉష శ్రీ మే 20 :-** మార్కాపురం పట్టణం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మీడియా సమావేశం నిర్వహించి, పార్టీకి చెందిన ప్రచార కోఆర్డినేటర్‌గా ఉన్న జడ బాలనాగేంద్ర చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ, ఇటీవల ఒంగోలులో జరిగిన మీడియా సమావేశంలో బాల నాగేంద్ర, మాజీ మంత్రి జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి గారిని మరియు వారి కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు. గతంలో బాలినేని శ్రీనివాసరెడ్డి ని ప్రశంసించిన బాల నాగేంద్ర, కొద్ది రోజుల్లోనే తన వైఖరిని మార్చుకోవడం అనుమానాస్పదంగా ఉందన్నారు. ఎవరో ప్రభావం వల్ల లేదా ఇతర ప్రయోజనాల కోసం ఈ విధంగా ఆరోపణలు చేస్తున్నారనే సందేహం వ్యక్తం చేశారు. అదేవిధంగా, జనసేన పార్టీకి ఇటీవల కొత్త ఉత్సాహం వచ్చిందని, ముఖ్యంగా ఒంగోలు మరియు పశ్చిమ ప్రాంతాల్లో పార్టీ బలపడుతుందని తెలిపారు. జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి మార్గ దర్శకత్వంలో కొత్త కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇలాంటి సమయంలో కొందరు వ్యక్తులు పార్టీ అభివృద్ధిని అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్నారని, కార్యకర్తల మధ్య అపోహలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది ప్రత్యర్థి పార్టీలతో కుమ్మక్కై పార్టీకి నష్టం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. బాల నాగేంద్రను ఉద్దేశించి, "మీరు గతంలో పార్టీకి సేవ చేసిన వ్యక్తి. కానీ ఇప్పుడు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరం. డబ్బు కోసం లేదా ఇతర ప్రయోజనాల కోసం ఈ విధంగా వ్యవహరించకండి" అని హెచ్చరించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఈ పరిణామాలను పార్టీ అధిష్టానం గమనిస్తున్నదని, తప్పు చేసే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని అందరూ కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు విజయరావు నరసింహారావు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, మార్కాపురం ఏఎంసీ డైరెక్టర్ పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు మండ్ల వెంకటయ్య, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, కంబం వెంకట రమణ, బెల్లంకొండ గోపి, ఎం.ఎన్. రెడ్డి, కృష్ణవేణి, వాసవి ప్రియ, మట్టం శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడవిలో తవ్వుతుండగా బయటపడ్డ లంకెబిందెలు... వాటి లోపల..



**మార్కాపురం / గిద్దలూరు ఉష శ్రీ మే 20:-** మార్కాపురం జిల్లా గిద్దలూరు టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో గుప్తనిధుల తవ్వకాల వ్యవహారం కలకలం రేపుతోంది. అటవీశాఖ అధికారులు, ట్రైబల్ వాచర్ల సహాయంతో తవ్వకాలు జరిపి లంకెబిందెలను వెలికితీశారన్న ప్రచారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**పూర్తి వివరాలు కథనంలో :** మార్కాపురం జిల్లా గిద్దలూరు టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో గుప్తనిధుల తవ్వకాల్లో లంకెబిందెలు బయటపడ్డాయన్న సమాచారం కలకలం రేపుతోంది. ఓ గుప్తనిధుల ముఠా ఇచ్చిన సమాచారంతో అటవీశాఖ అధికారులు గుప్త నిధులను తవ్వి అందులో లభించిన లంకెబిందెల్లోని సొమ్ము స్వాహా చేసినట్టు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. అందుకు సంబంధించిన ఓ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. మార్కాపురం జిల్లా తురిమెళ్ళ అటవీ క్షేత్ర స్థాయి అధికారులు.. ట్రైబల్ వాచర్లతో కలిసి గుప్తనిధులు తవ్వకాలు జరిపినట్లు అనుమానిస్తున్నారు. ఈ తవ్వకాల్లో ఓ రెండు పెద్ద మట్టి కుండలు బయటపడగా అందులో వజ్రాలు, బంగారం ఉన్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. దొరికిన బంగారం, వజ్రాలను తొలుత హైదరాబాద్‌లో అమ్మేందుకు ప్రయత్నించి అది విఫలం కావడంతో బెంగళూరులో అటవీశాఖ అధికారులు అమ్ముకున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఈ సమాచారం గురించి అటవీశాఖ అధికారులను మీడియా వివరణ కోరేందుకు ప్రయత్నించగా అధికారులు స్పందించడం లేదు. మార్కాపురం జిల్లా గిద్దలూరు టైగర్ ప్రాజెక్టు డివిజన్లో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యర్రకుంట్ల సమీపంలో ఓ నెలకిందట ఈ తవ్వకాలు చోటుచేసుకున్నట్టు అనుమానిస్తున్నారు. వెలగలపాయ ఫారెస్ట్ బీట్ అధికారికి యర్రగొండపాలెంకు చెందిన కొందరు గుప్తనిధుల ముఠా సభ్యులు విచారణ సందర్భంగా ఇచ్చిన సమాచారం మేరకు ఈ తవ్వకాలు చేసినట్టు తెలిసింది... గిరిజన ట్రైబల్ వాచర్ల సాయంతో భారీగా తవ్వకాలు జరిపి గుప్తనిధుల కుండలు వెలికితీసి, ఆ సందర్భంగా తీసినట్టుగా చెబుతున్న ఓ వీడియో ప్రసార మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ లంకెబిందెల్లో బంగారం, వజ్రాలు ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. ఈ సందర్భంలో అటవీ అధికారులు తీసుకున్న వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో కూడా స్వయంగా పోస్ట్ చేశారట. గుప్త నిధుల తవ్వకాల వ్యవహారం పోలీసులకు సమాచారం అందడంతో స్థానిక పోలీసులు విచారణ చేపట్టినట్టు తెలిసింది... పోలీసుల విచారణలో వాస్తవాలు వెలుగుచూసే అవకాశం ఉంది.

# దేశవ్యాప్త మెడికల్ షాపుల సమ్మెకు గిద్దలూరులో భారీ స్పందన




**గిద్దలూరు ఉష శ్రీ మే 20 :-** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మెడికల్ షాపుల సమ్మెలో భాగంగా మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో మెడికల్ షాపులు సంపూర్ణ బంద్ పాటించాయి. ఉదయం నుంచే పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, వ్యాపార కేంద్రాల్లో ఉన్న మెడికల్ షాపులు మూతపడటంతో బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. అత్యవసర సేవలు మినహా దాదాపు అన్ని ఔషధ దుకాణాలు స్వచ్ఛందంగా ఈ సమ్మెలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మెడికల్ షాప్ యజమానులు, ఫార్మసిస్టులు, ఔషధ పంపిణీదారులు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా "ఆన్‌లైన్ మందుల విక్రయాలు నిలిపివేయాలి", "నకిలీ మందుల అమ్మకాలను అరికట్టాలి", "గ్రామీణ మెడికల్ షాపులను రక్షించాలి" అంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సెక్రటరీ బచ్చు శేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 12.40 లక్షల లైసెన్సులు కలిగిన ఫార్మసిస్టులు,మెడికల్ షాప్ యజమానులు, ఔషధ పంపిణీదారులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం నియంత్రణ లేకుండా జరుగుతున్న ఆన్‌లైన్ మందుల విక్రయాలు ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అందుబాటులోకి రావడం వల్ల రోగుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు. అలాగే భారీ కార్పొరేట్ సంస్థలు అధిక డిస్కౌంట్‌లతో మందులను విక్రయించడం వల్ల చిన్న మరియు గ్రామీణ మెడికల్ షాపులు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ మందుల విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న చిన్న మెడికల్ షాపుల రక్షణ కోసం ప్రత్యేక విధానాలు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఇటీవల పెరుగుతున్న నకిలీ ఈ× ప్రిస్క్రిప్షన్లపై కూడా ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తమ ఆందోళన కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం కాదని, ప్రజారోగ్యం, రోగి భద్రత, వైద్య సేవల నైతిక విలువలను కాపాడేందుకేనని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన మందులు సరైన విధంగా అందాలంటే ఫార్మసిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ బంద్ కారణంగా ప్రజలకు తాత్కాలిక అసౌకర్యం కలిగినందుకు చింతిస్తున్నామని, అయితే భవిష్యత్తులో ప్రజారోగ్య రక్షణ కోసం ఈ పోరాటం అవసరమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ది మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య, ట్రెజరర్ సురేష్, మెడికల్ షాప్ యాజమాన్యాలు, ఫార్మసిస్టులు, ఔషధ పంపిణీదారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ ఏజెన్సీ లో అవకతవకలు

## గ్యాస్ సరఫరా పై అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ...

**పుల్లలచెరువు, (ఉష శ్రీ )మే 20** మండల కేంద్రంమైన పుల్లలచెరువు లోని శ్రీ శ్రీనివాస భారత్ గ్యాస్ ఏజెన్సీ పై వినియోగదారుల నుంచి వరుసగా వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. గ్యాస్ సిలిండర్లు సమయానికి అందకపోవడం, బుకింగ్ చేసినప్పటికీ రోజులు గడిచినా సరఫరా జరగకపోవడం, కొంతమంది వినియోగదారులకు అధిక ధరలకు బ్లాక్‌లో సిలిండర్లు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు రావడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పౌర సరఫరా అధికారి డి అంకయ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దారు ఎస్ చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం గ్యాస్ గూడెంను తనిఖీ చేసింది. రికార్డుల ప్రకారం గూడెంలో మొత్తం 177 గ్యాస్ సిలిండర్లు ఉండాల్సి ఉండగా, అక్కడ కేవలం 33 సిలిండర్లు మాత్రమే కనిపించాయి. దీంతో మొత్తం 144 సిలిండర్లు స్టాక్‌లో లేకపోవడం అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది. స్టాక్ రిజిస్టర్లు, బుకింగ్ వివరాలు, సరఫరా లెక్కలు, వినియోగదారుల డెలివరీ వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల్లో ఉన్న వివరాలకు గూడెంలో ఉన్న సిలిండర్ల సంఖ్య సరిపోకపోవడంతో గ్యాస్ ఏజెన్సీ నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తనిఖీల సందర్భంగా పలువురు వినియోగ దారులు కూడా అక్కడికి చేరుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బుకింగ్ చేసిన తర్వాత కూడా పదిరోజులు, పదిహేను రోజులు తిరగాల్సి వస్తోందని, ఫోన్ చేసినా స్పందించడం లేదని, డెలివరీ బాయ్‌లు



అదనపు డబ్బులు అడుగుతున్నారు అంటూ పలువురు మహిళలు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నారంటూ కొందరు వినియోగదారులు ఆరోపణలు కూడా చేశారు. అధికారులు వెంటనే గూడెంను తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, వీఆర్ఓ ఆధీనంలోకి అప్పగించారు. గూడెంలో ఉన్న స్టాక్‌ను పూర్తిగా సీజ్ చేసి, తదుపరి విచారణ కోసం ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిసింది. బుధవారం సేల్స్ అధికారి వై. మోహన్‌రావు సమక్షంలో మరోసారి స్టాక్‌ను తనిఖీ చేశారు. రికార్డులు, భౌతిక నిల్వల మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్లు నిర్ధారణ కావడంతో ఏజెన్సీపై 6(ఏ) సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అవసరమైతే మరిన్ని చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వినియోగదారులకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్యాస్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని, బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ నిల్వలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఎలాంటి అక్రమాలు గమనించినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఆన్‌లైన్ మందుల విక్రయాలపై మెడికల్ షాప్ యజమానుల ఆగ్రహం.. తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం

**తర్లుపాడు ఉష శ్రీ మే 20:-** ఆన్‌లైన్ ఫార్మసీల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న మందుల విక్రయాలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని తర్లుపాడు గ్రామ మెడికల్ షాప్ యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న యజమానులు, ఫార్మా కంపెనీల దోపిడీ ధోరణిని నిరసిస్తూ సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పించారు ప్రిస్క్రిప్షన్ లేని విక్రయాలు - ప్రాణాలకే ప్రమాదం,అర్హత కలిగిన వైద్యుని ప్రిస్క్రిప్షన్ (చిట్టీ) లేకుండానే ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా యథేచ్ఛగా మందులు సరఫరా అవుతున్నాయని, దీనివల్ల ప్రజలు స్వీయ వైద్యానికి(ావశ్రీట-వీవంఱఝఅశీఅ) అలవాటు పడి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని వాపోయారు. భారీ రాయితీల (డిస్కౌంట్ల) పేరుతో కార్పొరేట్ సంస్థలు సామాన్య ప్రజలను మభ్యపెడు తున్నాయని, నాణ్యత లేని మందులను మార్కెట్లోకి తెస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయని ధ్వజమెత్తారు. నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ఫార్మాసిస్టుల పర్యవేక్షణలో నడిచే స్థానిక మెడికల్ షాపుల మనుగడను ఈ ఆన్‌లైన్ కార్పొరేట్ శక్తులు దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం లాభార్జనే ధ్యేయంగా పెట్టుకున్న కార్పొరేట్ ఆన్‌లైన్ ఫార్మసీలపై ప్రభుత్వం



తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో ప్రజారోగ్యం పూర్తిగా క్షీణించే ప్రమాదంఉంది."వినతిపత్రాన్ని స్వీకరించిన తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ స్పందిస్తూ.. ఈ సమస్యను మరియు మెడికల్ షాప్ యజమానుల ఆందోళనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకునేలా నివేదిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని మెడికల్ షాప్ యజమానులు దోగిపర్తి మల్లికార్జున, దేవిరెడ్డి నరసింహారెడ్డి, కొండెబోయిన మనోహర్, వెలుగు శ్రీను, మారంరెడ్డి కొనారెడ్డి పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.. జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్ ఆదేశాలు





**శేరిలింగంపల్లి ఉష శ్రీ ప్రతినిధి..** పటాన్‌చెరు సర్కిల్‌లోని ముత్తంగి వార్డును జోనల్ కమిషనర్ ఈరోజు సందర్శించారు. సందర్శనలో భాగంగా కంధనూర్, ఘన్పూర్, వెల్మల గ్రామాల్లో పారిశుధ్య పనులను, బోర్‌వెల్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పారిశుధ్య కార్యకలాపాలను సమీక్షించిన జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్, గ్రామాల్లో చెత్త సేకరణ, మురుగు కాలువల శుభ్రత, తాగునీటి సరఫరా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బోర్‌వెల్‌లు పనిచేయకపోవడం, నీటి ఎద్దడి వంటి సమస్యలపై స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. బోర్‌వెల్ మరమ్మతులు, కొత్త బోర్‌వెల్‌ల ఏర్పాటు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పౌర సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. జోనల్ కమిషనర్ వెంట సర్కిల్ స్థాయి ఉప కమిషనర్ మరియు సర్కిల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ బలిజ సమాజం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోరే సంతోష్ కుమార్

**కొండపాక: ఉష శ్రీ** వీరశైవ లింగాయత్ బలిజ సమాజం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుకునూర్ పల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన కోరే సంతోష్ కుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన సమాజ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సంఘ బలోపేతానికి, సామాజిక సేవా కార్యక్రమాలకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. సంతోష్ కుమార్ నియామకం పట్ల తిప్పారం గ్రామస్థులు, వీరశైవ బలిజ సమాజ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు



# నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత



**మార్కాపురం ఉష శ్రీ మే 20 :-** స్థానిక కలెక్టరేట్లోని ఆమె ఛాంబర్ లో బుధవారం జిల్లాలోని నైపుణ్య అభివృద్ధి అధికారులతో పాటు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా నైపుణ్య అభివృద్ధి అభివృద్ధి కమిటీ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకమిటీసభ్యులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు వారి పరిధిలో ఉండే నిరుద్యోగులకు జాబ్ మేళాలవివరాలుతెలియజేయాలన్నారు. అదేవిధంగా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ, సోలార్ పంప్ టెక్నీషియన్, డ్రోన్ పైలెట్స్, ప్రకృతి వ్యవసాయం, నిర్మాణరంగం వంటి వాటిలో యువతకు శిక్షణ ఇప్పించాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి కమిటీలో ఉన్న వివిధ శాఖలకు చెందిన19 సభ్యులు సమన్వయంతో నిరుద్యోగులకుమంచి ఉద్యోగ, ఉపాధిఅవకాశాలుకల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కంచిబాబు, సీడాప్ జీడిఎం శ్రీనివాసులు, జిల్లా మైనింగ్ అధికారి రవిప్రసాద్, మెప్మా సీఎంఎం ఎలీషాబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు శుభవార్త: వ్యవసాయ యాంత్రీకరణ పథకం దరఖాస్తు గడువు మే 24 వరకు పెంపులి



**తర్లుపాడు ఉష శ్రీ మే 20 :** రైతులకు ఆధునిక సాగు పరికరాలను అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం (2025-26)' దరఖాస్తు గడువును పొడిగించారు. అర్హులైన రైతులు ఆన్‌లైన్‌లో నమోదు లేదా దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల మే 24వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు తర్లుపాడు మండల వ్యవసాయ అధికారి పి. జోష్నాదేవి స్పష్టం చేశారు.రైతులందరూ ఈ అదనపు సమయాన్నిఉపయోగించుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ పథకం కింద లిఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల రైతులకు ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయించింది. కాబట్టి, ఈ వర్గాలకు చెందిన రైతులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, తమకు కేటాయించిన నిధులను/బడ్జెట్‌ను తప్పనిసరిగా, పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని వ్యవసాయ అధికారి ప్రత్యేకంగా సూచించారు. రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు పొందాలనుకునే మండల పరిధిలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

# గోరుగుంతలపాడులో శాశ్వత భూ హక్కు-భూ రక్ష' రీ-సర్వే పనులు పరిశీలించిన తహసీల్దార్ చిరంజీవి



**మార్కాపురం జిల్లా ఉష శ్రీ మే 20 :-** మండల పరిధిలోని గోరుగుంతలపాడు గ్రామంలో జరుగుతున్న ప్రభుత్వ ప్రతిష్టాత్మక భూముల రీ-సర్వే పనులను తర్లుపాడు మండల తహసీల్దార్ చిరంజీవి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ ఎంతవరకు వచ్చింది, సరిహద్దుల గుర్తింపు ఎలా జరుగుతుందనే విషయాలపై ఆయన సర్వే సిబ్బందితో సమీక్షించారు. ఆధునిక సర్వే పరికరాల (రోవర్స్) సహాయంతోగోరుగుంతలపాడు గ్రామంలో జరుగుతున్న భూముల సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను తహసీల్దార్ స్వయంగా పర్యవేక్షించారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులందరూ తమ పొలాల వద్ద ఉండి సర్వే సిబ్బందికి సహకరించి సరిహద్దులను ఖరారు చేసుకోవాలని తహసీల్దార్ చిరంజీవి సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా, రికార్డులప్రకారంపారదర్శకంగా సర్వే పూర్తి చేయాలని, ఎక్కడైనా సరిహద్దు వివాదాలు ఉంటే స్థానికంగానే పరిష్కరించాలని సర్వే అధికారులను, విలేజ్ సర్వేయర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు మండల సర్వే విభాగం అధికారులు, విలేజ్ రెవెన్యూ అధికారులు (ఎ=ా), విలేజ్ సర్వేయర్లు మరియు స్థానిక రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఏపీలో బీజేపీ బలోపేతం.



**మార్కాపురం ఉష శ్రీ మే 20 :-** ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో పార్టీ రోజురోజుకు మరింత బలోపేతం అవుతోందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. సంవత్సర కాలంలోనే ప్రజలతో మమేకమయ్యేలా అనేక కార్యక్రమాలను పార్టీ చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. "సారథ్యం" పర్యటన నుంచి "అటల్ మోదీ సుపరిపాలన యాత్ర", "మనవూరు - మన జెండా" కార్యక్రమాల వరకు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా పీవీఎన్ మాధవ్ గారు సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శించారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి ఎజెండాను ప్రజలకు చేరవేయడమే కాకుండా, యువతలో జాతీయ భావజాలం పెంపొందించేలా పలు కార్యక్రమాలను రూపకల్పన చేసి మాధవ్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీకి ప్రజల ఆదరణ పెరుగుతోందని, భవిష్యత్తులో పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేస్తూ కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రజల్లో బీజేపీ పట్ల విశ్వాసం రోజురోజుకు పెరుగుతోందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా పార్టీ ఎదుగుతోందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

PRINTED, PUBLISHED, OWNED BY ILIPILLA MOHAN, D.NO: 6-11-2, KILARI APPALASWAMI STREET, NAGA LAKSHMI NILYAM, ANJANEYAVAGUSENTAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH- 520001, PRINTED AT GANTYADA APPA RAO D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH-523001 P.H: 92950 03377,EMAIL: ushasri2025@gmail.com,RNI NO: APTEL/25/A4894,EDITOR: ILLIPILLA MOHAN